జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
జన శ్రేయస్సే మా బాధ్యత

విలేకరులు కావలెను
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948

సంపుటి : 02 సంచిక : 39, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ శనివారం - 07- జూన్ - 2025
Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

## భారత్‌లో మళ్లీ కరోనా వ్యాప్తి ..5,300 దాటిన యాక్టివ్ కేసులు



2లో

దేశంలో రోజురోజుకు పెరుగుతున్న కరోనా వైరస్ కేసులు

5,364కు చేరిన మొత్తం క్రియాశీల కేసుల సంఖ్య

## ఏపీ మద్యం కేసు.. కీలక విచారణ వాయిదా

ఏపీ మద్యం కేసులో ఈ వారం జరగాల్సిన విచారణ వాయిదా



2లో

ఈ నెల 10వ తేదీకి వాయిదా వేసిన విజయవాడ కోర్టు

ఈడీ, ఏసీబీ వంటి దర్యాప్తు సంస్థల విచారణ మరింత వేగవంతం

## హైదరాబాద్ నాలాలపై కొరడా
## హైడ్రా కమిషనర్ రంగనాథ్ 'స్పెషల్ ఆపరేషన్'

హైదరాబాద్ నగరంలోని నాలాలపై ప్రత్యేక డ్రైవ్ ప్రారంభం



2లో

వచ్చే నాలుగు నెలల పాటు ఈ అంశంపైనే ప్రధాన దృష్టి

వరద నీరు నిలిచే ప్రాంతాలపై ప్రత్యేకంగా అధ్యయనం

నాలాలు, నీటి వనరుల ఆక్రమణలపై కఠిన చర్యలు ఖాయం






## భారత్‌లో అల్లర్లు రెచ్చగొట్టడమే
# పహల్గామ్ దాడి లక్ష్యం

- జమ్మూకాశ్మీర్‌లో శాంతి, పురోగతిని అడ్డుకునేందుకు పాకిస్థాన్ నిరంతరం ప్రయత్నిస్తోంది
- కాశ్మీర్‌లోని పర్యాటక రంగాన్ని, స్థానికుల జీవనోపాధిని నాశనం చేసే లక్ష్యంతో జరిగాయి
- పహల్గామ్‌లో దాడి కేవలం పౌరులపై జరిగింది మాత్రమే కాదు
- ఈ రైలు మార్గం రూ. 46,000 కోట్ల విలువైన ఇతర ప్రాజెక్టులతోపాటు, ఈ ప్రాంతంలో అభివృద్ధికి ఊతమిచ్చింది

జమ్మూకాశ్మీర్: ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు మార్గాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ రైలు మార్గం రూ. 46,000 కోట్ల విలువైన ఇతర ప్రాజెక్టులతోపాటు, ఈ ప్రాంతంలో అభివృద్ధికి ఊతమిచ్చిందని ప్రధాని అన్నారు. ఈ ప్రాజెక్టు అనేక సవాళ్లను అధిగమించిందని, ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వ సంకల్పం, నిబద్ధత వల్ల సాకారమైందని ఆయన ఉద్ఘాటించారు. ఈ రైలు మార్గం కాశ్మీర్‌ను దేశంలోని ఇతర ప్రాంతాలతో మరింత సమీపంగా చేస్తుందని, ఇదే సమయంలో పర్యాటకం, వాణిజ్యం, ఆర్థికవృద్ధికి ఊతమిస్తుందని మోదీ పేర్కొన్నారు.

**పాకిస్థాన్ నిరంతరం..**

ప్రధాని మోదీ తన ప్రసంగంలో పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని తీవ్రంగా విమర్శించారు. జమ్మూకాశ్మీర్‌లో శాంతి, పురోగతిని అడ్డుకునేందుకు పాకిస్థాన్ నిరంతరం ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన దాడి వంటి చర్యలు కాశ్మీర్‌లోని పర్యాటక రంగాన్ని, స్థానికుల జీవనోపాధిని నాశనం చేసే లక్ష్యంతో జరిగాయని అన్నారు. అయినప్పటికీ, కాశ్మీర్ ప్రజల స్థితిస్థాపకత, మిగతా.. 2లో




## కాళేశ్వరం సమాచారమంతా వాళ్లిద్దరి వద్దే

కాళేశ్వరం కమిషన్ ఎదుట భాజపా ఎంపీ ఈటల రాజేందర్ విచారణ

"కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో నా పాత్రేమీ లేదు

ప్రాజెక్టు రీ డిజైనింగ్ కోసం క్యాబినెట్ సబ్ కమిటీని కేసీఆర్ ఏర్పాటు చేశారు

హైదరాబాద్: కాళేశ్వరం కమిషన్ ఎదుట భాజపా ఎంపీ ఈటల రాజేందర్ విచారణ ముగిసింది. భారాస హయాంలో ఆర్థిక మంత్రిగా ఈటల పనిచేసిన నేపథ్యంలో ఆయన్ను కమిషన్ విచారించింది. అనంతరం ఈటల మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టు మిగతా.. 2లో



2లో

## సీఎం రేవంత్‌తో ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి కీలక భేటీ..

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ శుక్రవారం సమావేశమయ్యారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఉన్న ముఖ్యమంత్రి అధికారిక నివాసంలో ఈ భేటీ జరిగింది. ఇరువురు నేతల మధ్య దాదాపు గంటకు పైగా చర్చలు జరిగాయి. ఈ సమావేశంలో ప్రధానంగా రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలు, మంత్రివర్గ విస్తరణ అవకాశాలు, అలాగే ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ)కి సంబంధించిన



2లో

## జమ్మూకశ్మీర్‌లో కొత్త పురోగతి యుగం ప్రారంభమైంది: చంద్రబాబు

- సవాళ్లతో కూడిన భూభాగంలో రెండు కీలక ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసి దేశానికి అంకితం చేసిన మోదీని అభినందనలు
- చినాబ్ బ్రిడ్జ్.. ప్రపంచంలోనే ఎత్తయిన రైలు ఆర్చ్ వంతెన కాగా.. దేశంలోనే మొట్టమొదటిసారిగా తీగలతో అనుసంధానించిన అంజీ రైల్వే వంతెనను నిర్మించినట్లు వెల్లడి

## ఉత్తమ్ ఏం చెప్పినా అబద్ధమే..

- ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం మరిచిపోయింది
- గాలి మోటార్‌పై తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారు
- ఒక్క డీఏ ఇచ్చేందుకు ముచ్చటగా మూడు కమిటీలు వేశారు
- ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం నిట్ట నిలువునా ముంచుతోంది



సిద్ధిపేట: రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్ సమావేశం పెట్టి నిరాశపరిచిందని మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం మరిచిపోయిందన్నారు. గాలి మోటార్‌పై తిరుగుతూ గాలి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒక్క డీఏ ఇచ్చేందుకు మిగతా.. 2లో



## ఎట్టకేలకు ఢిల్లీ సీఎంకు అధికారిక నివాసం కేటాయింపు

ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి దాదాపు 100 రోజుల తర్వాత ఆమెకు కొత్త బంగ్లా

భాజపా ప్రభుత్వంలోని కొత్త ఎంపీలందరికీ ఇప్పటికే కొత్త నివాసాలను కేటాయించారు



2లో

## మోదీజీ.. నాకు ప్రమోషన్ ఎప్పుడు? ప్రధానిని అడిగిన సీఎం

"2014లో మీరు ఇక్కడికి వచ్చినప్పుడు నేను రాష్ట్రానికి సీఎంగా ఉన్నాను

నేను ఇప్పుడు ఒక కేంద్రపాలిత ప్రాంత సీఎంగా డిమోట్ అయ్యాను

అప్పుడు రైల్వేశాఖ సహాయమంత్రిగా ఉన్న వ్యక్తికి..


# ఏడాదిలో రూ.1.59 లక్షల కోట్ల పెట్టుబడులు

## 46 భారీ ప్రాజెక్టుల ఏర్పాటుకు అనుమతులు

- కర్నూలును స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు రూ.12.30 కోట్లతో అభివృద్ధి
- కర్నూలులో రూ.120 కోట్లతో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణం
- 1.26 లక్షల మందికి ఉపాధి అవకాశాలు
- విద్యుత్ హబ్‌గా రూపాంతరం
- రక్షణ పరిశ్రమలతో ప్రపంచవ్యాప్త గుర్తింపు



అమరావతి: ఐదేళ్ల వైకాపా పాలన.. రాయలసీమను ఆశించిన స్థాయిలో అభివృద్ధి చేయలేకపోయింది. కొప్పర్తి నోడ్, కావాల్సినవారికి సౌర, పంప్డ్ స్టోరేజి విద్యుత్ ప్రాజెక్టుల కేటాయింపు మినహా.. సీమ గతిని మార్చేలా నిర్దిష్టమైన ప్రయత్నాలు చేయలేదు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో రాయలసీమ పారిశ్రామిక ప్రగతి దిశగా అడుగులు వేస్తోంది. ఏడాదిలోనే రూ.1.59 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. రేపోమాపో కడప ఉక్కు పనులు మొదలు కాబోతున్నాయి. రక్షణరంగ పరిశ్రమలూ రానున్నాయి. కొప్పర్తి, ఓర్వకల్లు నోడ్‌ల అభివృద్ధికి కేంద్రం నిధులిచ్చింది. జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో పారిశ్రామికవేత్తలను బెదిరించి రాష్ట్రం నుంచి తరిమేసింది. కూటమి ప్రభుత్వం మళ్లీ పారిశ్రామికాభివృద్ధి దిశగా ప్రయత్నాలు చేస్తోంది. భారీ పెట్టుబడులతో పరిశ్రమలు, పునరుత్పాదక ప్రాజెక్టులు, పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు అనుమతులు ఇచ్చింది. ఏడాదిలోనే రూ.1,59,080 కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. వాటి ఆధారంగా సుమారు 1,26,519 మంది మిగతా.. 2లో





2లో

## ఏపీ సర్కార్ కసరత్తు.. ఇక, రేషన్ బదులు నగదు..!

- ఈ నెల 1వ తేదీ నుంచి షాపుల ద్వారా రేషన్‌ను పంపిణీ చేస్తోంది కూటమి సర్కార్
- ఎవరైనా రేషన్ వద్దనుకుంటే.. వారికి డబ్బులు ఇవ్వాలనే ఆలోచన చేస్తోందట
- ఈ దిశగా రేషన్ బియ్యం తీసుకునే విధానంలో మార్పులు చేయడంపై దృష్టి సారించిన ప్రభుత్వం

## కశ్మీర్‌లో కొత్త చరిత్ర, నెరవేరిన వందేళ్ల కల
## మోదీ ఖాతాలో మరో మైలురాయి..!!

- ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన చినాబ్ రైల్వే వంతెన ను ప్రధాని మోదీ ప్రారంభించారు
- బ్రిడ్జిని జాతికి అంకితం చేసిన మోదీ
- చీనాబ్ రైల్వే వంతెన 359 మీటర్ల ఎత్తు, 1,315 మీటర్ల పొడవు
- ఢిల్లీలోని కుతుబ్ మినార్ కంటే 5 రెట్ల ఎత్తు



ఢిల్లీ: జమ్ము కాశ్మీర్ లో వందేళ్ల కల నెరవేరింది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన చినాబ్ రైల్వే వంతెన ను ప్రధాని మోదీ ప్రారంభించారు. బ్రిడ్జిని జాతికి అంకితం చేశారు. పహల్గాం ఉగ్రదాడి మిగతా.. 2లో



2లో

## తొక్కిసలాట ఘటన.. ఆర్సీబీ మార్కెటింగ్ హెడ్ అరెస్ట్

నిఖిల్‌తో పాటు విజయోత్సవ ఈవెంట్ నిర్వాహక సంస్థ డీఎన్‌ఏ ఎంటర్‌టైన్‌మెంట్ నెట్‌వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ముగ్గురు సిబ్బందిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు

చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతి చెందగా.. 50 మందికి పైగా గాయలు

## తడిక వాగు గ్రామానికి త్రాగునీటి బోరు సామాగ్రి జెకె సిటీ ఆధ్వర్యంలో వితరణ




ఎటపాక ( జనం రిపోర్టర్ ) : అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతూరుమండలంలోని మోతుగూడెం గ్రామపంచాయతీ పరిధిలో త్రాగునీటికై అవస్థలు పడుతున్న గిరిజన కోందులు చెందిన వారు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జే కే సి టి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ ను కలిసి త్రాగునీటి బోరు ఏర్పాటు చేయవలసిందిగా విన్నవించారు. జమాల్ ఖాన్ స్పందించి రిగ్గు వేయించడం జరిగింది. అనంతరం చేతిపంపు కావలసిన ఇనుప పైపులు గొట్టాలు హ్యాండిల్ తదితర 30 వేల రూపాయల విలువ చేసే బోర్ హ్యాండిల్ పరికరాలను శుక్రవారం తడిక వాగు గ్రామస్తులకు అందజేశారు. అడిగిన వెంటనే సాగునీటి సమస్యను పరిష్కరించి బోర్ హ్యాండిల్ ను అందజేసిన జమాల్ ఖాన్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జై కెసిపి ట్రస్ట్ ఇంచార్జ్ ఎస్ కే రసూల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు పసుపులేటి సాలమన్ రాజు, గ్రామ కార్యదర్శి కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులే చట్టాన్ని ఉల్లంఘించడం ధర్మమా, తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్,




పెందుర్తి ( జనం రిపోర్టర్ ) : రాష్ట్రంలో శాంతి భద్రతలు గాడి తప్పుతున్నాయని, చట్టాలను పోలీసులే అమలు చేస్తే ఇంక న్యాయ స్థానాలతో పని ఏముందని తెలుగు శక్తి అధ్యక్షుడు, బి.వి.రామ్ ఈరోజు ఉదయంజూన్ 6 పెందుర్తిప్రెస్, క్లబ్ లో, ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అన్నారు, తెనాలి లో యువకులు బహిరంగంగా రోడ్డుపై కూర్చోబెట్టి చితక బాధడం న్యాయమా, పోలీసులు నడిరోడ్డు పై శిక్ష విధించడం దారుణం అన్నారు. ఆ యువకులు ఎంత పెద్ద తప్పు చేసిన అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టాలి గాని, ఇలా అవమానకరంగా నడిరోడ్డు పై శిక్ష విధించడం చాలా అన్యాయం, ఇప్పుడు పెళ్లి కావాల్సిన ఆ ఇంటి ఆడపిల్లలను పెళ్లి ఎవరు చేసుకుంటారు, ఇలాంటి సంఘటన జరిగితే ఎవరైనా వివాహం చేసుకుంటారా అని బి.వి.రామ్ ప్రశ్నించారు, హెూం మంత్రి ఈ సంఘటన సమర్ధించడం గా ఉంది, ఆమెకు కూడా పెళ్లికి ఎదిగిన పిల్లలు ఉన్నారు,

### హెూం మంత్రి ఎవరో సిఎం చంద్రబాబు నిర్ధరించాలి

సామాన్యలకు భద్రత ఇవ్వలేని పోలీస్ డిపార్ట్మెంట్, 21న ప్రధాన మంత్రి విశాఖపట్నం వస్తే భద్రత కల్పించగలరా అనే అనుమానం తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ వ్యక్తం చేశారు, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ వారి అనుచరులు వంద మందికి పైగా నా పై దాడికి పాల్పడ్డారని, గాజువాక పోలీసులకు పిర్యాదు చేసినా, పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లినా కేసు నమోదు చేయలేదు అన్నారు, మనుషుల్ని చంపేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హెూం మంత్రి ఎవరు నిర్ధారించి ప్రజలకు తెలియజేయాలని బి.వి.రామ్ డిమాండ్ చేశారు, ప్రస్తుతం వంగలపూడి అనిత గారు హెూం మంత్రి అనుకుంటున్నామని, అయితే ఎమ్మెల్యే పళ్ళ శ్రీనివాస్ కాబోయే హెూం మంత్రిని వాళ్ళ అనుచరులు ప్రచారం చేస్తున్నారని అన్నారు, హెూమ్ మంత్రి ఎవరో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు తెలియజేయాలని కోరారు, ఇప్పటికే పల్లా అనుచరులు ఓ మాఫియాలా తయారై దందాలు చేస్తున్నారని, ఈ పరిస్థితిలో వారి చేతికి హెూం మంత్రి పదవి ఇస్తే రాష్ట్రం మరింత అరాచకంగా మారుతుంది తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు.

## జన్మదిన దినోత్సవాన్ని మానవత్వ సేవగా మార్చిన సత్యమాంబ గారు ప్రేమతో అన్నదానం



పొదిలి ( జనం రిపోర్టర్ ) : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఇనవల్లి మండలం, కొండుకుదురు గ్రామానికి చెందిన శ్రీమతి సత్యమాంబ గారి పుట్టినరోజు సందర్భంగా, వారి కుటుంబ సభ్యులు ఒక గొప్ప మానవతా స్ఫూర్తిని ప్రదర్శించారు. ఈ శుభ సందర్భంగా నలుగురు నిరుపేదలకు భోజనం అందించాలన్న ఉత్తమ సంకల్పంతో, హెూప్ ఫౌండేషన్ ద్వారా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని హెూప్ ఫౌండేషన్ మరియు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించగా, పొదిలి పరిసర ప్రాంతాల్లో తిరుగుతున్న అనేక నిరుపేదలకు కడుపునిండా అన్నం అందేలా చేశారు. ఇది కేవలం ఓ పుట్టినరోజు వేడుక మాత్రమే కాదు, ఓ ప్రగతిశీల ఆలోచనకు నిదర్శనంగా నిలిచింది. మానవత్వాన్ని పదే పదే గుర్తుచేసే ఈ కార్యక్రమం ద్వారా, సత్యమాంబ గారి కుటుంబ సభ్యులు తమ ప్రేమను, మనసును, సమాజానికి అంకితం చేశారు. ఈ అభినందనీయమైన చర్య ద్వారా వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాం.

## జన్మదిన శుభదినాన్ని మానవతా మాధుర్యంగా మార్చిన చిన్ని కుటుంబం సేవలో నీడగా నిలిచిన ప్రేమ



పొదిలి ( జనం రిపోర్టర్ ) : హైదరాబాద్ వాసులు శ్రీ గారి పుట్టినరోజు సందర్భంగా, శ్రీ గారు మరియు వారి కుటుంబ సభ్యులు, పుట్టినరోజును సార్థకంగా మార్చేందుకు ఒక మానవతా సంకల్పంతో ముందుకొచ్చారు. ఈ శుభదినాన్ని పురస్కరించుకొని, నలుగురు నిరుపేదలకు మంచి భోజనం అందించాలన్న అనందమైన ఆలోచనతో, హెూప్స్ ఫౌండేషన్ సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సేవా కార్యక్రమాన్ని హెూప్స్ ఫౌండేషన్ మరియు అమ్మ దీవెన ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించగా, పొదిలిలోని కాలేజీ రోడ్డులో తిరుగుతున్న అనేక నిరుపేదలకు అన్నదానం చేయడం జరిగింది. అంతేగాక, నవ్యాంధ్ర దివ్యాంగుల సేవాసమితి వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు కూడా ఈ భోజనాన్ని సాదరంగా అందజేశారు. ఈ చిన్న శ్రద్ధ, పెద్ద ప్రేమగా మారి ఎందరో ఆకలితో ఉండే జీవితాల్లో క్షణికమైన శాంతిని పంచింది. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయి. "పుట్టినరోజు వేడుకల్లో ఒకటి కేక్, మరొకటి కడుపునిండిన భోజనం శ్రీ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకొని మరెందరో ముందుకు రావాలని ఆకాంక్షిస్తున్నాం.

## తాగుబోతులకు అడ్డాగా మారిన డా.బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్..



పొన్నూరు జూన్ 6.జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం 22వ వార్డు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ తాగుబోతులకు అడ్డాగా మారింది.భవనం ముందు విద్యార్థులు, యువత వాలీబాల్ క్రీడలు నిర్వహిస్తుండగా తమకేమీ అడ్డు లేదని తాగుబోతులు తాపీగా కుర్చీలు,బల్లలు వేసుకొని నిత్యం మద్యం సేవిస్తూ యువకులతో పాటు చుట్టుప్రక్కల గృహాల వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు.అడిగిన వారిపై మద్యం మత్తులో దాడులకు పూనుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో ఈ కమ్యూనిటీ హాల్ భవనంపై పోలీసులు దాడులు చేసి జూదరులను, తాగుబోతులను అదుపులోకి తీసుకొని తగిన విధంగా బుద్ధి చెప్పి అవగాహన కల్పించి వదిలేశారు. కొంతకాలం వారు ఈ దరిదాపుల్లో కనిపించలేదు.కాలక్రమేణ మళ్ళీ తాగుబోతులు నూతన ఈ భవనంలో నిత్యం మద్యం సేవి స్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారు. అదేమని అడిగిన వారిపై కొందరు మద్యం మత్తులో దాడులు చేసిన సందర్భాలు ఉన్నాయి. మున్సిపల్, పోలీస్ అధికారులు ఈ భవనంపై కన్నేసి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

## విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

### ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడిని నియంత్రించాలి.పి డి ఎస్ యు డివైఎఫ్ఐ ఏఐవైఎఫ్



ఆత్మకూర్ వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీ నియంత్రించి విద్య హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని పిడిఎస్ యు డివైఎఫ్ఐ ఏఐవైఎఫ్ విద్యార్థి, యువజన సంఘాల నాయకులు వెంకటేష్, రాఘవేంద్ర, కుతుబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా జిల్లా కేంద్రంలోని జిల్లా వ్యాప్తంగా మండలాల కేంద్రాలోని పుట్టగొడుగుల్లా వెలిశాయనీ ఆరోపించారు. తమ ఇష్టానుసారం ఫీజులు దండుకుంటూ హంగు ఆర్భాటాలు చూపించే విధంగా కరపత్రాలు పంచుతూ గ్రామాలపై దండయాత్ర చేస్తూ అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగిస్తున్నారనీ కానీ ఉన్నత అధికారులు కార్పొరేటు ప్రైవేటు అనుమతులేని పాఠశాలలపై చర్యలు చేపట్టాలని అలాగే విద్యార్థుల ప్రాణాలతో చలగాటం ఆడుతున్న ఫిట్ నెస్ లేని బస్సులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.వివిధ రకాలుగా టై,బెల్టు,బుక్స్ పేరుతో వసూలు చేస్తున్న జీరో దందాను నిలవరించాలని పేద మధ్యతరగతి కుటుంబాల పిల్లల తల్లిదండ్రులను అధిక భారం నుండి బయటపడే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి అధ్వానంగా ప్రభుత్వం చూసి చూడనట్లుగా వ్యవహరించడం సరికాదన్నారు. బడిబాట కార్యక్రమం మొక్కుబడిగా కొనసాగుతుందని, తక్షణమే ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించి విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా కార్యక్రమాలను రూపొందించాలని కోరారు. విద్యార్థులు లేరనే సాకుతో మూసివేత కు గురవుతున్న పాఠశాలలకు లోతైన పరిశీలన చేసి మూసివేత గురికాకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని లేని యెడల ఉద్యమ కార్యాచరణ మొదలు పెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అమరచింత మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ గా శశిధర్



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : అమరచింత మునిసిపాలిటీ ఇంచార్జ్ కమిషనర్ గా ఆత్మకూర్ కమిషనర్ శశిధర్ శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహించిన రవి బాబు హైదరాబాద్ సిడి ఎంఏ కార్యాలయానికి బదిలీ అయ్యారు ఆయన స్థానంలో ఇన్చార్జి కమిషనర్ గా శశిధర్ బాధ్యతలను స్వీకరించారు. శశిధరకు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు.

## జూన్ 9న ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ తిరంగా యాత్ర



బిజెపి మండల ( జనం రిపోర్టర్ ) : అధ్యక్షురాలు మంగ అల్లావణ్యఆపరేషన్ సింధూర్ విజయవంతమైన సందర్భంగా దేశ రక్షణ త్రివిధ దళాధికారులకు సంఘీభావంగా దేశ రక్షణ దళాలకు స్ఫూర్తి దాయకం కల్పించడానికి తిరంగా యాత్రను జయప్రదం చేయాలని బిజెపి మండల అధ్యక్షురాలు మంగ లావణ్య కోరారు.ఇట్టి తిరంగా యాత్ర కార్యక్రమం ఈనెల 09న సోమవారం మండల కేంద్రంలోని స్థానిక జెడ్పి హెచ్ఎస్ గ్రౌండ్ నుండి మధ్యాహ్నం 3:30 నిమిషాలకు తిరంగా యాత్ర కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుంది. అమరచింత మండలంలోని అమరచింత పట్టణం తో పాటు వివిధ గ్రామాల ప్రజలు, యువకులు వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు ,కార్యకర్తలు , విద్యార్థి సంఘాల నాయకులు ,విద్యార్థులు, ఛత్రపతి శివాజీ యూత్, వివేకానంద యూత్, భగత్ సింగ్ యూత్, అంబేద్కర్ యూత్ ,వివిధ గ్రామాల క్రీడాకారులు కబ్బడి , వాలీబాల్, క్రికెట్ అసోసియేషన్ అన్ని వర్గాల ప్రజలు మహిళలు అందరం కలిసి కట్టుగా జూన్ 09 వ తేదీ సోమవారం మధ్యాహ్నం మూడున్నర గంటలకు అమరచింత జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్ నందు జరిగే తిరంగా యాత్ర కార్యక్రమం లో స్వచందంగా పాల్గొనాలని కోరారు. త్రివిధదళాలకు సంఘీభావంగా దేశ రక్షణలో భాగా స్వామ్యం అయినా రక్షణ దళాలకు స్ఫూర్తి దాయకం కల్పించడానికి చేసే ఈ తిరంగ యాత్రలో మన మంత దేశ పౌరులుగా భాగా స్వాములు కావాలని ఆమె కోరారు.

## తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి తాడివాక (తెలుగుదేశం) సుబ్బారావు గారి కి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ప్రశంస మరియు సన్మానం.




గుంటూరు ( జనం రిపోర్టర్ ) : గుంటూరు జిల్లా కో - ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ గా వడ్రాణం హరిబాబు పదవి బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భంగా గుంటూరులోని జీడీసీఎంఎస్ ప్రధాన కార్యాలయంలో వడ్రాణం హరిబాబు కి రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు పుష్పగుచ్ఛం అందజేసి దుశాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం దిగ్విజంగా ఈ పదవిని వన్నె తెచ్చే రీతిలో పనిచేసి రైతుల మన్ననలు పొందే విధంగా కష్టపడాల్సిందిగా సూచిస్తూ శాఖాపరమైన సహాయ సహకారాలు మంత్రి గారి నుండి మెండుగా ఉంటాయని మంత్రిగారు హామీ ఇచ్చి చైర్మన్ గారికి ఆశీస్సులు తెలిపారు.తాడివాక సుబ్బారావు గారిని ప్రశంసించిన రాష్ట్ర మంత్రి :ఈ సందర్భంలో ఆ కార్యక్రమానికి అతిధిగా విచ్చేసిన పార్టీ సీనియర్ లీడర్, పార్టీ పేరును తన ఇంటి పేరుగా మార్చుకున్న తాడివాక (తెలుగుదేశం) సుబ్బారావు ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు సుబ్బారావు గారిని మర్యాదపూర్వకంగా కలిసి గతంలో పార్టీ ఆవిర్భావం నుండి తనతో మరియు పార్టీ కి పనిచేసిన జ్ఞాపకాలను గుర్తుతెచ్చుకుంటూ ఆయన బాగోగులను అడిగి తెలుసుకుంటూ ఆయనను శాలువాలతో సత్కరించడం జరిగినది. సుబ్బారావు గారు లాంటి సీనియర్ లీడర్ పార్టీ ఆవిర్భావం నుండి ఈరోజు వరకు పార్టీ కోసం కష్టపడటం నాకు చాలా ఆనందంగా ఉంది, పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ కూడా ఆయన పార్టీకి చేసిన సేవలను వివరించటం జరిగినది. గుంటూరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ గెలవడానికి సహకరించిన నాయకులలో ప్రధానంగా తాడివాక సుబ్బారావు గారి కృషి, పట్టుదల ఉండడం గమనార్హం అని మంత్రి చెప్పడం జరిగింది. సుబ్బారావు గారు పార్టీ కోసం పార్టీ ఆవిర్భావం నుండి కష్టపడ్డారే గాని ఎలాంటి పదవులు ఎలాంటి లాభాపేక్ష ఆశించలేదు. ఇలాంటి నాయకులు చాలా అరుదుగా ఉంటారు వారిలో వీరు ఒకరు అని ప్రశంశించడం జరిగినది.

## ఈనెల 10వ తేదీ నుండి ప్రత్యేక ఆధార్ క్యాంపులు.. కమిషనర్



పొన్నూరు జూన్ 6. జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా పొన్నూరు పురపాలక సంఘ పరిధిలో ఈనెల 10వ తేదీ నుండి13 తేదీ మరియు 24 నుండి 27 వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు పట్టణ పరిధిలో 17 సచివాలయాల పరిధిలో ఉ.10 గ%శీ%ల నుండి సా. 5 గంల వరకు ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## రేపల్లె పట్టణంలో నూతనంగా ఏర్పడిన పీఎంవై ఎన్టిఆర్ నగర్ ని అభివృద్ధి చేయాలని...




రేపల్లె..(జనం రిపోర్టర్)రేపల్లె పట్టణంలో నూతనంగా ఏర్పడిన పీఎంవై ఎన్టిఆర్ నగర్ ని అభివృద్ధి చేయాలని... ని వెంట్ రోడ్లు,డ్రైనేజీలు నిర్మాణాలు చేయాలని..తక్షణం వీధిలైట్లు, మంచినీళ్లు,పారిశుధ్య నిర్వహణ నివాసానికి అవసరమైన సదుపాయాలు కల్పించాలని కోరుతూ రెవెన్యూ శాఖ మంత్రి అనగాని.సత్యప్రసాద్ కు సిపిఎం ఆధ్వర్యంలో పీఎంవై ఎన్టీఆర్ నగర్ అభివృద్ధి కమిటీగా సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది.... ఈ సందర్భంగా స్పందించిన మంత్రి సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నిస్తామన్నారు,ఎన్టీఆర్ నగర్ నివాసదారులు లక్షలరూపాయలు అప్పులు చేసి ఇళ్ళు కట్టుకున్నాము రోడ్లు లేవని,వర్షం వస్తే నీళ్ల మధ్యలో పాములతో భయపడుతూ నివాసం ఉండవలసిన పరిస్థితిని మహిళలు మంత్రికి రోడ్లు ఏర్పాటు చేయాలని వేడుకోవడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూలి రాష్ట్రంలో పేదలకు ఇళ్లస్థలాలు పంపిణీ చేసిన చాలాచోట్ల కనీస సదుపాయాలు కల్పించిన నేపథ్యంలో పేదల తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు,రేపల్లె పట్టణంలో పెద్దసంఖ్యలో ఇల్లు నిర్మాణం చేసుకుని నివాసం ఉంటున్న ఎన్టీఆర్ నగర్ అభివృద్ధి కోసం స్థానిక శాసనసభ్యులుగా గౌరవ మంత్రివర్యులు బాధ్యత తీసుకుని కనిస సదుపాయాలు కల్పించాలని జిల్లాలో నివాస ప్రాంతాల్లో అభివృద్ధి కోసం 90 కోట్లు ప్రతిపాదనలు పంపారు రేపల్లె పట్టణంలో ఎన్టీఆర్ నగర్ కోసం 35కోట్లు ప్రతిపాదనలు పంపారు,రేపల్లె నియోజకవర్గం కేంద్రంలో పెద్ద సంఖ్యలో ఇల్లు నిర్మాణం చేసుకునీ నివాసం ఉంటున్న వారు పేదలు కావున ఎన్టీఆర్ నగర్ అభివృద్ధి కోసం మంత్రి గారు చొరవ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ అభివృద్ధి కమిటీ కన్వీనర్ వి.ధనమ్మ, కో కన్వీనర్ కె.రవికుమార్, సహాయ కార్యదర్శి కే నాంచారమ్మ కమిటీ సభ్యులు శ్రీనివాసరావు,కె.వీరాంజనేయులు,ఎస్.కె గౌసే తదితరులు పాల్గొన్నారు

## ప్రతి నెలా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలి....

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి అన్న ప్రసన్న కుమారి.....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:జూన్ 06. రోగ లక్షణాలు లేకపోయినా ప్రతి నెలా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి అన్న ప్రసన్న కుమారి మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు సూచించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం రామగుండం పట్టణ ఆరోగ్య కేంద్రంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ, నిత్యం అపరిశుభ్ర పరిస్థితుల్లో పని చేసే పారిశుద్ధ్య కార్మికులకు వ్యాధుల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ప్రతి నెలా పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఈ సంధర్భంగా మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు రామగుండం నగర పాలక సంస్థ తరపున ఔట్ పేషంట్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు షాదిక్ , సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ , మెప్మా కమ్యూనిటి ఆర్గనైజర్లు శ్వేత , ఊర్మిళ , ప్రియ దర్శిని సానిటరీ జవాన్ సోమేశ్వర్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి...
## -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....



రామగుండం: ( జనం రిపోర్టర్ ): రామగుండం:జూన్ 06. రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలం లోని మూలసాల గ్రామపంచాయతీ లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సు, కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామపంచాయతీ లోలి నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను పరిశీలించారు.ఈ



సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసే పరిష్కరించాలని, వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు వాటి పూర్తి వివరాలు తీసుకోవాలని, భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహసిల్దార్ రాజయ్య, కాల్వ శ్రీరాంపూర్ తాహసిల్దార్ జగదీశ్వర్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగు కు
## రైతులు ముందుకు రావాలి....-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....



రామగుండం: ( జనం రిపోర్టర్ ): రామగుండం:జూన్ 06. ఆయిల్ పామ్ సాగు కు రైతులు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం రోజున జిల్లాలో ఆయిల్ ఫామ్ మొదటి పంటగా 4 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మొదటి ఆయిల్ ఫామ్ గెలల కోతకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆయిల్ ఫామ్ సాగుకు రైతులందరూ ముందుకు రావాలని, ఆయిల్ ఫామ్ సాగు తో రైతులకు అనేక లాభాలు ఉన్నాయని, ఆయిల్ పామ్ సాగు అవసరమైన మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం



పెగడపల్లి గ్రామానికి చెందిన పత్తి శ్రీనివాసరెడ్డి అనే రైతు సెప్టెంబర్ 2011లో 2.50 ఎకరాలలో 150 చెట్లు నాటడం జరిగిందని, నాలుగు సంవత్సరాల తర్వాత కోతకు రావడం జరిగిందని, ఇదే స్ఫూర్తిని తీసుకొని మిగతా రైతులకు కూడా ఆయిల్ ఫామ్ ఏర్పాటుకు ముందుకు రావాలని అన్నారు. రైతుల సమస్యలు ఏమైనా ఉంటే తమకు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. రైతులు కలెక్టర్ సూచన మేరకు ఉపాధి హామీ పథకంలో కూడా అంతర కృషికి కలుపు తీయడం చేర్చాలని, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని త్వరగా ప్రారంభించాలని రైతులు కలెక్టర్ కు విన్నవించారు. రైతుల సమస్యల మేరకు కోతకు పూర్తయిన ఆయిల్ ఫామ్ రైతులకు త్వరగా డబ్బులు వారి ఖాతాలో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మన జిల్లాలో వచ్చే సంవత్సరం మార్చిలోగా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పూర్తి అవుతూ ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం గేలల కోత పూర్తయి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీకి తీసుకెళ్తున్న వాహనానికి జిల్లా కలెక్టర్ జండా ఊపి ప్రారంభించారు. మరియు శ్రీనివాస్ రెడ్డి పొలంలో ఆయిల్ ఫామ్ మొక్కను నాటారు. ఈ ఆయిల్ ఫామ్ తోట వేసినందుకు శ్రీనివాసరెడ్డి దంపతులను జిల్లా కలెక్టర్ శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్ మోహన్ రెడ్డి, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి, తహసిల్దార్ జగదీశ్వర్ రావు, ఆయిల్ ఫామ్ కంపెనీ సీఈవో కేసు కళ్యాణ్ కర్, ఆర్టికల్చర్ అధికారి మహేష్, మాజీ ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక వైద్యం అందించడమే లక్ష్యం



రేపల్లె, ( జనం రిపోర్టర్ ): గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆశయంతో పట్టణంలో సురక్ష హాస్పిటల్ ప్రారంభించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ శుక్రవారం సురక్ష హాస్పిటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించాలని ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది అన్నారు. పట్టణంలో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన హాస్పిటల్ ఏర్పాటు కావడం అభినందనీయం అన్నారు. ప్రజలకు నాణ్యమైన, వైద్య సేవలు ఈ హాస్పిటల్ ద్వారా అందుతాయి అన్నారు. హాస్పిటల్ వైద్యులు డాక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ సురక్ష హాస్పిటల్ లో అత్యాధునిక వైద్య పరికరాలతో వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు జనరల్ మెడిసిన్ పల్మనాలజీ జనరల్ మెడిసిన్ లో చికిత్సలు అందించడంతోపాటు షుగర్ వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ మేరకు మంత్రి అనగాని సత్యప్రసాద్ వైద్యుల అభినందించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య నిపుణులు, పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని హాస్పిటల్ లోని విభాగాలను పరిశీలించి, సిబ్బందికి అభినందనలు తెలిపారు.

# సుపరిపాలనకు శ్రీకారం.. అభివృద్ధి.. సంక్షేమమే లక్ష్యం

### కూటమి సర్కార్ సంక్షేమ పాలనకు ప్రజల మద్దతు

### అభివృద్ధి సీఎం చంద్రబాబుకే సాధ్యం మంత్రి అనగాని సత్య ప్రసాద్



రేపల్లె ( జనం రిపోర్టర్ ): రాష్ట్ర పునర్నిర్మాణం పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుపరిపాలన అందిస్తున్నారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజా ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేలా అధికారులను ఆదేశించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి అనగాని మాట్లాడుతూ.. గత ఐదు సంవత్సరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, విధ్వంసం అరాచక పాలనలో 30 సంవత్సరాల అభివృద్ధి వెనక్కి వెళ్ళదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరకాలంలో వ్యవస్థలను గాడిలో పెట్టి, రాష్ట్రాన్ని ప్రగతి పదంలో నడిపించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు నిరంతరం శ్రమిస్తున్నారని చెప్పారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన పాలన అందించాలనే లక్ష్యంతో ప్రతి శుక్రవారం క్షేత్రస్థాయిలో ప్రజా ఫిర్యాదులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర పునర్నిర్మాణం చేసి దేశంలోనే మన రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపాలనే ఆశయంతో కూటమి సర్కార్ పనిచేస్తుందన్నారు. గత సంవత్సరం జూన్ 4న రాష్ట్ర ప్రజలు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమన్నారు. అరాచక పాలనపై యుద్ధం చేసిన ప్రజలు కూటమి సర్కార్కు కు 164 సీట్లు ఇచ్చి




స్వాగతం పలికారని గుర్తు చేశారు. సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి ప్రతినెల ఒక మంచి కార్యక్రమం చేపట్టాలనే ఆశయంతో కూటమి సర్కార్ పనిచేస్తుందన్నారు. అధికారం చేపట్టిన వెంటనే పింఛన్లను పెంచి ప్రతినెల ఒకటవ తారీఖున ఇంటి వద్ద అందజేస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయ అభ్యర్థుల కొరకు డీఎస్సీ నియామకాలు, అన్న క్యాంటీన్లు, మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మత్స్యకార భరోసా, ఈ నెల నుండి రైతన్నలకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.20వేల పంట సాయం, విద్యార్థులకు తల్లికి వందనం పథకం అమలు, ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు, లాంటి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సమస్యాత్మకంగా ఉన్న, సంపద సృష్టించి యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో కూటమి సర్కార్ పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసి, యువతకు మెరుగైన ఉపాధి కల్పించే విధంగా విశాఖలో టిసిఎస్ ఏర్పాటు, తిరుపతిలో మిట్టల్ రిసార్ట్స్ రాయలసీమలో ఏరోస్పేస్ తయారీ యూనిట్లు, రూ 50 వేల కోట్ల రూపాయల నిధులతో అమరావతి రాజధాని నిర్మాణ పనులు చేపట్టినట్లు చెప్పారు. గజదొంగల పార్టీ నాయకులు వెన్నుపోటు దినోత్సవం అంటూ కూటమి పాలనపై విషం చిమ్మే ప్రయత్నం చేసి విఫలమయ్యారని విమర్శించారు. ఐదు సంవత్సరాల అరాచక పాలన లో రోడ్లు ధ్వంసం, విధ్వంస, అరాచకం సృష్టించిన వైసిపి పాలకులు వెన్నుపోటు డ్రామాలాడటం సిగ్గుచేటు అన్నారు. స్కీముల పేరుతో స్కాములు చేసి రాష్ట్రాన్ని దోచిన జగన్మోహన్ రెడ్డి తెనాలిలో రౌడీషీటర్లను పరామర్శకు రావడం విచారకరమన్నారు. ప్రజలకు సంక్షేమం అందించాలనే ఆశయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో పలు సంస్కరణలు తీసుకువచ్చారని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో గత సంవత్సర కాలంగా రూ.10 కోట్ల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు అందజేయడం జరిగిందన్నారు. పేదరికం నిర్మూలించడానికి పిఫోర్ పథకాన్ని అమలులోనికి తెచ్చి ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కూటమి సర్కార్ పనిచేస్తుందన్నారు. రైతులకు మెరుగైన నీటి పారుదల సౌకర్యాలు కల్పించాలనే ఆశయంతో పంట కాలువల్లో పూడికి తీత పనులు చేపట్టడం, ధాన్యం కొనుగోళ్ళు, విత్తనాలు ఎరువుల సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఐదేళ్ల అరాచకుడి పాలనలో రెవిన్యూ భూములను దోచుకుని ప్రజలను ఇబ్బందులు గురి చేశారని ఆరోపించారు. ఫ్రీ హోల్డ్ భూములు, 22 ఏ లో ఉన్న భూములపై ప్రత్యేక చర్యలు తీసుకొని పేదలకు అందే విధంగా చర్యలు చేపట్టినట్టు చెప్పారు. పేదల సంక్షేమమే ఆశయంగా కూటమి సర్కార్ ప్రతి నియోజకవర్గంలో విద్య వైద్య ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా పాలన చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మితమైన శివాలయం, త్రిశక్తి అమ్మవార్ల ఆలయాలను సందర్శించిన ఎమ్మెల్యే దంపతులు...



రామగుండం ( జనం రిపోర్టర్ ): రామగుండం:జూన్ 06.శుక్రవారం పాలకుర్తి మండల పరిధిలోని కుక్కలగూడూరు గ్రామంలో భక్తిశ్రద్ధలతో నూతనంగా నిర్మితమైన శివాలయం, త్రిశక్తి అమ్మవార్ల ఆలయం నిర్మాణ కార్యక్రమం విజయవంతంగా పూర్తి కావడం పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా



నిర్వహించబడ్డాయి. ఈ పవిత్ర సందర్భంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఆయన సతీమణి, మక్కాన్ సింగ్ సేవా సమితి చైర్మన్ మనాలి ఠాకూర్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఆలయ దర్శనం చేసుకున్నారు.వారిద్దరూ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామస్థులకు అభినందనలు తెలిపారు. ఈ ఆలయ నిర్మాణం ద్వారా గ్రామానికి ఒక ఆధ్యాత్మిక కేంద్రం ఏర్పడిందని, ప్రజలు శాంతి, భద్రత, ఐక్యతతో ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణానికి కృషి చేసిన గ్రామ పెద్దలు, దాతలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, గ్రామ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువజనులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గ్రామ ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కోసం తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో సాగింది. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పుస్తక పఠనంపట్ల అవగాహన మరియు మక్కువ పెంచు కోవాలి విజ్ఞాన తరగతులు

### ముగింపు కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా ఇన్చార్జి ప్రిన్స్ పాల్ కర్రోతు బాబ్జి



ఏలేశ్వరం, జూన్ 06,( జనం రిపోర్టర్):-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర గ్రంథాలయశాఖ సంచాలకులు ఎ.కృష్ణ మోహన్ వారి ఆదేశముల తో , ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో, ఏలేశ్వరం శాఖా గ్రంథాలయం నందు, శుక్రవారం 40వ రోజు వేసవి వ్జినతరగతులకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్స్ పాల్ శ్రీ కర్రోతు బాబ్జి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,విద్యార్థులు గ్రంథాలయం పట్ల, పుస్తక పఠనంపట్ల అవగాహన మరియు మక్కువ పెంచు కోవాలి అన్నారు. తన బాల్యం అంతా గ్రంథాలయం లో గడిపానని తెలిపారు. పాఠ శాల లో మనం చదివే విద్య వేరు, మన జీవితానికి గమ్యాన్ని నిర్దేశించే వే గ్రంథాలయాలు అని అన్నారు. అధ్యాపకులు వాగు మాధవ్ మాట్లాడుతూ, పుస్తక పఠనం మించిన జ్ఞానం లేదు అన్నారు. విశ్రాంతి అధ్యాపకులు సి.హెచ్. సత్య గాంధీ,మామిడి రాము పాల్మాట్లాడుతూ,ఈ వేసవి విజ్ఞాన తరగతుల ద్వారా, విద్యార్థిని విద్యార్థులకు తమ




జ్ఞానాన్ని నిరంతరం పెంచు కోవ దానికి మంచి అవకాశం అని అన్నారు. ఈ వేసవిజ్ఞాన తరగతి ముగింపు కార్యక్రమంలో 80 మంది విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెడల్స్, స్వీట్స్ , పంపిణీ చేశారు. గ్రంథ పాలకులు కవి కొండల సత్యనారాయణ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠకులు సైతం పాల్గొన్నారు.

# తిరుమలిలో రాష్ట్రస్థాయి ఎడ్ల పందాలు



ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పోటీలను ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా చేతుల మీదగా ప్రారంభించారు

ఏలేశ్వరం, జూన్ 06,( జనం రిపోర్టర్):-కాకినాడ జిల్లా పత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండలం తిరుమల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎడ్ల పందాలు హెూరాహెూరీగా సాగాయి. ఈ పోటీలకు రాష్ట్రం నలుమూలల నుంచి 50 ఎడ్ల జతల వచ్చాయి. వీటకి సీనియర్సు , జూనియర్స్ విభాగాల్లో పరుగు పోటీలు నిర్వహించారు. శ్రీ నేరెళ్ళమ్మ వారి జాతర తీర్థ మహెూత్సవం సందర్భంగా ఈ పోటీలను



ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని పత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా ఈ పోటీలను ప్రారంభించారు. సీనియర్ విభాగంలో ప్రథమస్థానం కోర వీర వెంకట సత్యవేణి. (12000 గుమ్మిలేరు), ద్వితీయ స్థానంలో మల్ల నవనీత శ్రీ మణికంఠ (10000 కొవ్వాడ), తృతీయ స్థానంలో కొంచం మనోజ్ (8000 కాపవరం) జూనియర్స్ విభాగంలో ప్రథమ స్థానం గడ్డం అప్పారావు (10000 చేయివాడ), ద్వితీయ స్థానం బడా మాను శ్రీను (8000ధూళ్ళ), తృతీయ స్థానం బండారు శ్రీను (6000కొప్పవరం) ఎద్లు నిలిచాయి. ఈ కార్యక్రమాని లో వరుపుల తమ్మయ్య బాబు, ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, జ్యోతుల పెద్దబాబు, సూతి బోరయ్య,సూతి ప్రభాకర్ (బాబులు), చంద్రవోలు రాజా, పసల సూరిబాబు,కోరుకొండ శ్రీరామకృష్ణ, తోట నాగేంద్ర,గోపి సాయి తదితరులు పాల్గొన్నారు

## అధికారులపై ఎంపీపీ గొల్లపల్లి ఆగ్రహం

## మండల పరిషత్ కార్యాలయంలో

### సర్వసభ్య సమావేశం ఎంపీడీవో కె.వి. సూర్యనారాయణ అధ్యక్షతన




ఏలేశ్వరం, జూన్ 06, (జనం రిపోర్టర్):-ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కె.వి సూర్యనారాయణ అధ్యక్షతన ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) ముఖ్యఅతిథిగా మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఇందులో పలు శాఖల అధికారులు పాల్గొని, ప్రజా ప్రతినిధులు అడిగే ప్రశ్నలకు వారు సమాధానాలు ఇవ్వడం జరిగింది. సర్వసభ్య సమావేశం జరుగుతున్నప్పుడు నిత్యం గైర్హాజరవుతున్న సిడిపివో,ఆర్ అండ్ బి, ఏలేరు ప్రాజెక్టు ఎఈ,ఫారెస్ట్ డిపార్ట్మెంట్ రేంజర్, ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ, లేబర్ ఆఫీసర్, మెడికల్ ఆఫీసర్ ల పై ఎంపీపీ గొల్లపల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలు ప్రజాప్రతినిధుల వద్దకు వచ్చినప్పుడు ఆ సమస్యలు వినేందుకు కూడా ఒక్కరోజు కేటాయించకపోవడం దారుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు చిక్కాల రాజ్యలక్ష్మి లక్ష్మణరావు, సాదే లోవరాజు, మండల ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు ఉన్నారు.

## : గర్భిణీ స్త్రీలకు రక్తదానం చేసిన సేవా సమితి సభ్యులు

### వివేకానంద సేవా సమితి ట్రస్ట్ చైర్మన్ మైరాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో



ఏలేశ్వరం, జూన్ 06, ( జనం రిపోర్టర్):-కాకినాడ జిల్లా, ప్రతిపాడు నియోజకవర్గ, ఏలేశ్వరం మండలం వివేకనంద సేవాసమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏలేశ్వరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు రక్తం అవసరం అయినది కావున వివేకనంద సేవా సమితి ట్రస్ట్ వారిని సంప్రదించడంతో వారి ఆధ్వర్యంలో



ముగ్గురు సభ్యులు ఈరోజు ఏలేశ్వరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో రక్త దానం చేయడం జరిగినది దీనికిగాను వివేకనంద సేవాసమితి చైర్మన్ మైరాల నాగేశ్వరరావు, అధ్యక్షతన సభ్యులు రక్త దానదాతలు పెండ్యాల రాజు, కలగంట్ల రాజు, పల్లా రాజు, పేషెంట్లకు రక్తం దానం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆస్పటల్ చైర్మన్ వాగు రాజేష్, బొగత శ్రీను, పేకేటి బాబి, సిరి ఫుడ్స్ కృష్ణ పాల్గొనడం జరిగినది

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని కలిసిన



-మద్దెల శ్రీనివాస్....



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:జూన్ 06.శుక్రవారం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ని తెలంగాణ కాంట్రాక్టు కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ కలిసి సింగరేణిలో కాంట్రక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన వివరించి, వారికి ఎలక్షన్ల ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, వారికి 22 జీవో లేద, హై పవర్ కమిటీ వేతనాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించాలని కోరారు. వివేక్ వెంకటస్వామి సానుకూలంగా స్పందించి సింగరేణి కాంట్రక్టు కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని, వారు గత ప్రభుత్వంలో ఎదుర్కొంటున్న సమస్యలు మేము గమనించి వారికోసం మేము అసెంబ్లీలో కూడా మాట్లాడమని, తప్పకుండా వారికి న్యాయం చేస్తామని వివేక్ వెంకటస్వామి మాట ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా మద్దెల శ్రీనివాస్ మాట్లాడుతూ,జీవో నెంబర్ 22 లో ఉన్న వేతనాలకు తగ్గకుండా కొత్త వేతనాలను ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు.22.ఏప్రిల్.2025న. జరిగిన కనీస వేతనాల సలహా మండలిలో 5 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ 1. సెక్యూరిటీ సేవలు , 2. రహదారులు, భవనాలు, 3. స్టోన్ క్రషింగ్ 4. ప్రాజెక్ట్ ల నిర్మాణం 5 ప్రైవేటు ట్రాన్స్ పోర్ట్ లలో వేతనాల పెంపుదల పై తుది నిర్ణయం చేసినట్లు ప్రకటించారు. మే 1 నాటికి వీటిని ముఖ్యమంత్రి తో ప్రకటిస్తమని చేపుతున్నారు. దీనిని తెలంగాణ కాంట్రాక్టు కార్మికుల సంఘం స్వగతిస్తుంది. అయితే ప్రకటించే వేతనాలు హైకోర్టు తీర్పుకు అనుగుణంగా గతంలో ఇచ్చిన జీ. ఒ నెంబర్లు 21, 22, 23, 24, 25, లలో వున్న వేతనాలకు తగ్గకుండా వేతనాలు డి.ఎ రేటు ప్రకటించాలని, తెలంగాణ కాంటాక్ట్ కార్మికుల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నది.పైన పేర్కొన్న ఐదు షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ల విషయంలో గతంలో నే కనీస వేతనాల సలహా మండలలో చర్చించి తుది నిర్ణయం చేసి జీవోలను కూడా ఇచ్చారు. ఆ జీ.ఒ లే 21, 22, 23, 24, 25, వాటి ప్రకారం అన్ స్కిల్డ్ కార్మికుడికి న 1-ఏప్రిల్.2025 నుండి నెలకు రూ 23275 రోజుకు రూ 895 /- అమలు కావాలి, కానీ యాజమాన్యాల ఒత్తిడితో గత టీఆర్ఎస్ ప్రభుత్వం వాటిని గెజిట్ చేయలేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత సంవత్సరంన్నర కాలంగా వాటిని గెజిట్ చేయకుండా యాజమాన్యాలకు మేలు చేస్తూ, కార్మికులకు అన్యాయం చేస్తూ వచ్చింది. హైకోర్టు జోక్యం 2021లో ఇచ్చి 5 జీవోలను గెజిట్ చేయాలని హైకోర్టుకు వెళ్ళగా హైకోర్టు కార్మికులకు అనుకూలంగా జి.ఒ 22 తో సహా 5 జి. ఒ లను వెంటనే 4 వారాలలో గెజిట్ చేయాలని 2023 సెప్టెంబర్ 13న తీర్పు చెప్పింది. అయినప్పటికీ గత రాష్ట్ర ప్రభుత్వం గానీ తరువాత అధికారంలోకి వచ్చిన ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం గానీ హైకోర్టు తీర్పును అమలు చేయలేదు. దీనిపై తిరిగి కోర్టుదిక్కారణ నేరం కింద రాష్ట్ర ప్రభుత్వంపై హైకోర్టులో కేసు వేయగా హైకోర్టు సీరియస్ అయింది జి. ఒలను వెంటనే గెజిట్ చేయాకపోతే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని అధికారులను కోర్టుకు పిలిచి బోనులో నిలబెడతామని చెప్పింది.ఈ నేపథ్యంలో జీవో నెంబర్ 21, 22, 23 , 24 25 లను గెజిట్ చేయాల్సిన పరిస్థితి లోకి రాష్ట్ర ప్రభుత్వం నెట్టబడింది.హైకోర్టు తీర్పు నుంచి తప్పించుకునేందుకు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆ జి.ఒ లను గెజిట్ చేయకుండా వాటిలోని వేతనాలను డీఏ రేట్లను కేటగిరీలను, కార్మికులకు అనుకూలంగా ఉన్న అనే అంశాలను తగ్గించి కొత్త జి ఒలను ఇచ్చి వాటిని గెజిట్ చేయాలని ప్రయత్నం చేస్తుందన్న ఆరోపణలు వస్తున్నాయి. అందుకే హైకోర్టులో ఉన్న ఆ ఐదు షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ పైనే ముందుగా తీర్మానం చేశారని చర్చ జరుగుతుంది. వాస్తవానికి ఐదు షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ లపై చట్ట ప్రకారం గతంలోనే డ్రాఫ్ట్ జీవోలు ఇచ్చి గత కనీస వేతన సలహా మండలిలో చర్చించి, తీర్మానం చేసి ప్రభుత్వానికి సిఫారసు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా దానిని ఆమోదించి జీఒ నెంబర్స్ 21, 22, 22, 24, 25,లను 2021 జూన్ లోవిడుదల చేసి వాటిని గెజిట్ చేయడమే మిగిలింది. చట్ట ప్రకారం వీటిపై తిరిగి కనీస వేతన సలహా మండలలో చర్చించాల్సిన అవసరమే లేదు. కానీ రాష్ట్ర ప్రభుత్వం చట్ట విరుద్ధంగా వీటిలో కూడా డ్రాఫ్ట్ లు ఇవ్వడం, మళ్లీ కనీస వేతనాల సలహా మండలలో చర్చించడంతో ఇదంతా జి.ఒ నెంబర్ 22 లో ఉన్న వేతనాలను తగ్గించడం కోసమేనన్న అనుమానం కలుగుతుంది.ఈ షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ లో సెక్యూరిటీ సర్వీసెస్, రోడ్లు భవనాలు సింగరేణిలోని కాంటాక్ట్ కార్మికుల కూడా ప్రస్తుతం అమలు జరుగుతున్నాయి. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, కోల్ బెల్ట్ ఎమ్మెల్యేలు నెల రోజుల్లో సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు కోలిండియా జీతాలను అమలు చేస్తామని ప్రకటించారు. జి.ఒ 22 ను గెజిట్ చేయిస్తామని హామీ ఇచ్చారు. అసెంబ్లీలో కూడా అనేక సందర్భంలో జి. ఒ నెంబర్ 22ను గెజిట్ చేయాలని మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం కూడా జీవో నెంబర్ 22ను గెజిట్ చేసి ఇస్తే, దానిలోని వేతనాలను అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి 2022 సెప్టంబర్ 26 లేఖ రాసింది. ఈ నేపద్యంలో జి.ఒ నెంబర్ 22 లో ఉన్న వేతనాలు, డి.ఎ రేటు తగ్గకుండా రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలను మే 1వ. తేదీన ప్రకటించాలని, సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, తెలంగాణ కాంటాక్ట్ కార్మికుల.సంఘం (టి సి కే ఎస్) డిమాండ్ చేస్తున్నదని తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ తెలిపారు.

## రెల్లి కులస్తుల ఆవేదనను వారు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తాం: గాదె



గుంటూరు(జనం రిపోర్టర్) :గుంటూరు తూర్పు నియోజకవర్గం 11వ వార్డులో(ఆనంద్ పేట 2 వ లైన్) గత కొన్ని సంవత్సరాల నుంచి నివాసముంటున్న రెల్లి కులస్తులు వారి ఇబ్బందులను పార్టీ నాయకులు గుంట్రెడ్డి అనిల్,బుజ్జి బాబు,కిషోర్ గార్ల ద్వారా జనసేన పార్టీ జిల్లా పార్టీ కార్యాలయంకు వచ్చి జిల్లా



అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు గారికి తెలియజేయగా వారు వెంటనే అక్కడకు వెళ్లి ప్రత్యక్షంగా వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకుని అక్కడ ఉన్న స్థానికులను కలిసి వారి యొక్క బాధలను సమస్యలను అడిగి తెలుసుకుని, ప్రతి ఇంటికి తిరిగి వారి యొక్క సమస్యలను తెలుసుకుని వారి అందరిని తీసుకొని నడుచుకుంటూ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ నజీర్ గారి పార్టీ కార్యాలయానికి వెళ్లి రెల్లి కులస్తుల యొక్క సమస్యలను వారి దృష్టికి తీసుకుని వచ్చి త్వరితగతిన వారి యొక్క సమస్యలను పరిష్కరించాలని తూర్పు ఎమ్మెల్యే శ్రీ నజీర్ గారికి వారి సమస్యలను వివరించడం జరిగింది..అనంతరం ఎమ్మెల్యే గారు,గాదె గారు ఇద్దరు కలిసి రెల్లి కులస్తుల ఎదుర్కొంటున్న సమస్యలను కాలనీవాసుల అందరితో చర్చించి వారి యొక్క సమస్యలకు ఒక పరిష్కారం త్వరలోనే చూపిస్తామని వారికి హామీ ఇవ్వటం జరిగింది..ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,నగర కమిటీ సభ్యులు, వార్డు అధ్యక్షులు మరియు జనసైనికులు పాల్గొన్నారు..

## లింగంపల్లి, అత్తాపూర్ గ్రామాలల్లో రెవిన్యూ సదస్సు ను సద్వినియోగం చేసుకోవాలి..!! లింగంపల్లి, అత్తాపూర్ గ్రామంలో తహసీల్దార్ బుచ్చయ్య ఫిర్యాదులను స్వీకరించారు.



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : జూన్ 6 (జనం రిపోర్టర్)నవాబుపేట్ మండల పరిధిలోని లింగంపల్లి, అత్తాపూర్ గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సు పంచాయితీ కార్యాలయం ఆవరణలో కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తహసీల్దార్ బుచ్చయ్య, డిప్యూటీ తాసిల్దార్ శ్రీలత మాట్లాడుతూ గ్రామ రెవిన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు చెప్పారు. లింగంపల్లి 12నుండి అత్తాపూర్19 అర్జీలు మొత్తం 31వచ్చినట్లు తెలిపారు.ఈ రెవెన్యూ సదస్సుల్లో రెవెన్యూ, సర్వే విభాగం అధికారులంతా అందుబాటులో ఉంటారని కావున రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని సమస్యలను పరిష్కారించులోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీలత,ఆర్ఐలు రజిత , రాజు,పంచాయతీ కార్యదర్శులు వెంకటలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్స్,మాజీ సర్పంచి లు నర్సిములు, స్వరూప, మాజీ ఎంపీటీసీ, పరమేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్ కు భారీ గా వచ్చిన ప్రజలు. -

# గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్.



గుంటూరు(జనం రిపోర్టర్) :గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయం లో ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కారాలు చూపి మరియు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన గుంటూరు తూర్పు శాసనసభ్యులు మొహమ్మద్ నజీర్.

## ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యత ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : తాండూర్ జూన్ 6 (జనం రిపోర్టర్)అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన తాండూరు నియోజకవర్గ పరిధిలోని బషీరాబాద్, యాలాల్, పెద్దేముల్, తాండూరు మండలాలకు మరియు తాండూరు పట్టణానికి చెందిన దాదాపు 140 మంది లబ్ధిదారులకు దాదాపు రూ. 51,00,000/- (యాబై ఒక లక్షల) విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను తాండూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి చెక్కులను పంపిణీ చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి. తాండూర్. చైర్మన్లు డైరెక్టర్లు సీనియర్నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన హెూంగార్డ్ కుమారునికి పోలీస్ అధికారులు, సిబ్బంది ఆర్థిక సహాయం....

రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:జూన్ 06. ఇటీవలే రోడ్డు ప్రమాదం లో గాయపడి కోలుకుంటున్న దుర్గ్యాల తిరుపతి హెూంగార్డ్ పెద్ద కుమారుడు అయిన దుర్గ్యాల అరుణ్ నీ కరీంనగర్ సన్ రైస్ హాస్పిటల్ కి వెళ్ళి రామగుండం కమీషనరేట్ ఎం టి ఓ. ఆర్ యి మల్లేశం పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు పోలీస్ డిపార్ట్మెంట్ తరుపున అండగా ఉంటామని, వారికి భరోసా ఇచ్చి వారిలో మనోధైర్యం నింపడం జరిగినది. అనంతరం రామగుండం కమిషనరేట్ నందు ఎం టి వింగ్ నుండి రూ.27,500 ల రూపాయలు,ఏ ఆర్ విభాగము నుండి రూ.32,000 ల రూపాయలు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పోలీస్ గ్రూప్ నుండి సేకరించిన రూ.17,500, ఆర్ ఐ మల్లేశం వారి తరుపున రూ.3000 మొత్తంగా రూ.80,000 శుక్రవారం దుర్గ్యాల తిరుపతి రజిత గార్లకు అందజేయడ మైనది. ఆర్ ఐ వెంట సిబ్బంది మైకాంత్,ఎర్ని రాజయ్య ఉన్నారు.

# పర్యావరణ దినోత్సవం.




గుంటూరు((జనం రిపోర్టర్) :పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత. దీని కోసం ముందడుగు వేద్దాం.పర్యావరణ దినోత్సవం సందర్భంగా గుంటూరులో అవగాహన ర్యాలీ నిర్వహించి,వీధులను శుభ్రం చేసిన గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు మహమ్మద్ నజీర్,పశ్చిమ నియోజకవర్గ



శాసనసభ్యురాలు గల్లా మాధవి,నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర నాని, డిప్యూటీ మేయర్ సజీల,దేగల ప్రభాకర్, కార్పోరేటర్స్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు మహిళ సెక్రటరీ గుడిపల్లి వాణి, 56 వ డివిజన్ ఇంచార్జ్ గుడిపల్లి నవీన్ కృష్ణ కన్నా అడ్వకేట్, గుంటూరు నగర కూటమీ నాయకులు పాల్గొన్నారు.

## ఏసీపీ నరసింహ రావును కలిసిన రాజభద్రయ్య



హసన్ పర్తి మండలం జూన్ 6 జనం రిపోర్టర్:హసన్ పర్తి:హనుమకొండ ఏసీపీగా నూతనంగా భాద్యతలు తీసుకున్న నరసింహ రావును టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య సీఐ రవికుమార్ కు పూల బోకే అందించి,శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా హనుమకొండ పట్టణంలో శాంతి భద్రతల గూర్చి రాజభద్రయ్య ఏసీపీ నరసింహ రావుతో చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆదరసాని శివాజీ, దేవేందర్, సాయి కిరణ్, శివ, బొడ్డు ప్రసాద్, బన్ని తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరమార్శించిన నేదునూరి రాజమౌళి



హసన్ పర్తి మండలం జూన్ 6 జనం రిపోర్టర్ : ఎల్లాపూర్ గ్రామ శాఖ మాజీ కార్యదర్శి వేములపల్లి యాదగిరి మరణం పట్ల తీవ్ర సంతాపం హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో మొదటి తరం కమ్యూనిస్టుగా సుదీర్ఘకాలం ఎల్లాపూర్ గ్రామ శాఖ కార్యదర్శిగా సుదీర్ఘ కాలం పని చేసి పార్టీ నిర్మాణంలో ప్రజా సమస్యల పరిష్కారంలో ముందు నిలిచిన జీవి కామ్రేడ్ వేముల యాదగిరి అని బికె ఎంయు జాతీయ నాయకులు మోతే లింగారెడ్డి తెలిపారు శుక్రవారం రోజున ఎల్లాపూర్ గ్రామంలో అనారోగ్యంతో మరణించిన వేముల యాదగిరి భౌతికాయాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి విప్లవ జోహార్లు అర్పించి యాదగిరి మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు అంతిమయాత్రలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి మహిళా సమైక్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మండ సదాలక్ష్మి హసన్పర్తి మండల సిపిఐ కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్ రెడ్డి ఎల్లాపూర్ గ్రామ శాఖ కార్యదర్శి బాబు, సిపిఐ సీనియర్ నాయకులు గోపరాజు భద్రయ్య, బిఎస్ఎన్ఎల్ సాంబయ్య, ఎండి రజాక్,గోపు బుచ్చిరెడ్డి, వెంకటేశ్వర్లు,అజయ్,సారయ్య నేదునూరి సాంబయ్య, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

## పులుమామిడి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు కి శంకుస్థాపన చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 6 (జనం రిపోర్టర్) వికారాబాద్ జిల్లా పరిధిలోని నవాబుపేట్ మండల పులుమాండి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లను పులుమామిడి గ్రామానికి చెందిన తెలుగు రాఘవేందర్, శ్రీకాంత్ కట్టుకునేందుకు ఇంటి స్థలాన్ని శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య శుక్రవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు సదుపాయాలకు ఇవ్వలేదని అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇందిరమ్మ జనులను మంజూరు చేసిన సందర్భంగా ఒక ఇంటి స్థలానికి 60 మీటర్లు ఉన్న స్థలంలో ఇంటిని నిర్మించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఇస్తుందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రజలు ఇండ్లు లేని వారికి ఇంటి స్థలం ఉంటే వారికి ఇల్లు ఇచ్చే విధంగా ప్రభుత్వం ముందుకు వచ్చిందని ఆయన అన్నారు.పులుమామిడి గ్రామం లో లబ్ధిదారులు ఐన తెలుగు రఘుపతి మరియు తెలుగు శ్రీకాంత్ కి... ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగింది. గ్రామ పంచాయతీ సెక్రటరీ నితిన్ కుమార్ ఆధ్వర్యంలో భూమి పూజ చేయడం జరిగింది.దాంట్లో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేడిపల్లి వెంకన్న మాట్లాడుతూ... ఇల్లులేని పేదలకు ఒక మంచివరం లాంటిది అని అన్నారు. పులుమామిడి మాజీ ఉపసర్పంచ్ ఊరేళ్ళ సుధాకర్ , ఇందిరమ్మ కమిటీ సభ్యులుతెలుగు శ్రీనివాస్, మేరాజ్, తెలుగు నర్సిములు, కారోబార్ మల్లేశం, ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

## పెద్దపల్లి జిల్లా కేంద్రంలో వామపక్ష పార్టీల నిరసనలు.... కగార్ పేరిట కొనసాగుతున్న నరమేధాన్ని ఆపాలి....




రామగుండం:జనం రిపోర్టర్:రామగుండం:జూన్ 06. ఆపరేషన్ కగార్ పేరిట కొనసాగుతున్న నరమేధాన్ని ఆపాలని, మోదీ ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ, రాష్ట్ర అఖిలపక్ష పార్టీల పిలుపు మేరకు జూన్ 3 నుండి 6 వరకు నిరసన ఆందోళన కార్యక్రమాల లో భాగంగా శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రం లో అంబేద్కర్ విగ్రహం వద్ద రాజకీయ ,వామపక్ష పార్టీలు, హక్కుల సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ నరేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ ముత్యంరావు, సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ ల నాయకులు దాముఖ లచ్చయ్య, హక్కుల సంఘాల నాయకులు మాదన కుమారస్వామి, రామిల్ల బాబు , రైతు సంఘం నాయకులు మల్లయ్య, రాజయ్య , వివిధ పార్టీల నాయకులు కె కనకరాజు,బి అశోక్, జ్యోతి,ఐ రాజేశం, అశోక్,కే లింగమూర్తి, మల్లయ్య, సూర్య,కే మల్లేష్, మెరుగు చంద్రయ్య , జీ మల్లేశం,ఎడ్ల రవికుమార్, జీ వెంకన్న,బాలకృష్ణ, ఆర్ మల్లయ్య ,దుర్గం పోచయ్య, ఎం కుమార్, సదానందం పాల్గొన్నారు.

## వేళల గ్రామంలో గట్టు మల్లన్న స్వామి ని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్....



రామగుండం:జనం రిపోర్టర్:రామగుండం:జూన్ 06.శుక్రవారం చెన్నూరు నియోజకవర్గంలోని వేళల గ్రామంలో విశ్వాస భక్తితో ఆరాధించబడుతున్న గట్టు మల్లన్న స్వామి వారిని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, సతీమణి మక్కాన్ సింగ్ సేవా సమితి చైర్మన్ మనాలి ఠాకూర్ దర్శించుకున్నారు.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, స్వామివారిని దర్శించుకుని కుటుంబానికి, ప్రజలకు శాంతి, సమృద్ధి కలగాలని ప్రార్థించారు. ఆలయ పరిసరాలను పరిశీలించి, భక్తుల సౌకర్యార్థం అవసరమైన మౌలిక వసతులపై ఆలయ కమిటీతో చర్చించారు. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ, “శ్రీ గట్టు మల్లన్న స్వామి దివ్య క్షేత్రం నమ్మకానికి, భక్తికి ప్రతీక. ఇక్కడి పూజలు మనసుకు ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగిస్తాయి. భక్తుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని సేవా కార్యక్రమాల్లో మా వంతు సహకారం కొనసాగిస్తాం” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వేళల గ్రామం ప్రజల ఆత్మీయ ఆహ్వానం, ఆదరణకు మనాలి ఠాకూర్ ధన్యవాదాలు తెలిపారు.

## పండగల పేరు చెప్పి ఆవులు,దూడలను వధిస్తే కఠిన చర్యలు: కొత్తపేట సీఐ- వీరయ్య




గుంటూరు (జనం రిపోర్టర్:గుంటూరు పట్టణం కొత్తపేట సిఐ యమ్. వీరయ్య గారు బక్రీద్ సందర్భంగా ఎవరైనా ఆవులు,దూడలు, పశు సంపదను వధిస్తే జంతువుల సంరక్షణ చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని కొత్తపేట సిఐ హెచ్చరించారు. జంతు సంరక్షణ, గోవధ నిషేధ చట్టాల ప్రకారం వధ పై నిషేధం ఉందన్నారు. క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు జంతు వధ జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చట్టాలను గౌరవించి స్వచ్ఛందంగా వధను నిషేధించాలని ఆయన కోరారు. చట్టానికి వ్యతిరేకంగా ఎక్కడైన జంతు వధ జరిపితే వెంటనే సమాచారం అందించాలని కోరారు.

# మాజీ ఎంపీటీసీ మృతి

బుక్కరాయసముద్రం జనం రిపోర్టర్: మండల పరిధిలోని దయ్యాలకుంటపల్లి టిడిపి నాయకుడు మాజీ ఎంపీటీసీ పెద్ద పెద్దప్ప(78) మృతి చెందాడు. భౌతికకాయానికి జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్ బాబు మండల కన్వీనర్ అశోక్ కుమార్ ఎస్కే వెంకటేశులు లక్ష్మీనారాయణ యస్ నారాయణ స్వామి కేశన్న నరేంద్ర యాదవ్ శీనా వేణుగోపాల్ మల్లేశు కుటుంబ సభ్యులను పరామర్శించారు. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల విగ్రహ పున:ప్రతిష్ట మహోత్సవాలు

### ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం




నందలూరు,జనం రిపోర్టర్:మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ అరవపల్లిలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో శ్రీ సీతారాముల విగ్రహాల పున: ప్రతిష్ట కార్యక్రమాలు అత్యంత వైభవంగా శుక్రవారం ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాలను ఆలయ అర్చకులు సరసా రవికుమార్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం 8 గంటలకు గంగా పూజ, గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, రుత్విక్వరుణము, ప్రధాన దేవతా కలశస్థాపన, వాస్తు, నవగ్రహ, ధ్వజ కలశ స్థాపన, మూలమంత్ర జపాలు, మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగము కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం ఐదున్నర గంటలకు ప్రదోషకాల పూజ మృత్సంగ్రహణ, అంకురారోహణ, దీక్షా హోమం, జలాధి వాసం, వేద స్వస్తి మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగము భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహోత్సవాల సందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ఆలయంను విద్యుత్ కాంతుల వెలుగులో, పచ్చటి తోరణాలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త గంపా సుధాకర్ మాట్లాడుతూ శనివారం ప్రత్యేక పూజలు, ఆదివారం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు, సీతా రాముల వారి కళ్యాణం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొనాలని ఆయన కోరారు.

## రాష్ట్ర మంత్రిని కలిసిన తెదేపా నాయకులు




బుక్కరాయసముద్రంజనం రిపోర్టర్:విజయవాడలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కింజారపు అచ్చం నాయుడు ని మర్యాదపూర్వకంగా ఉమ్మడి అనంతపురం జిల్లా బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి కలిశారు ఈనెల అనంతపురం నగరంలో తన ప్రమాణ స్వీకారానికి రావాలని మంత్రి ని ఆహ్వానించారు. మంత్రి కేశవ రెడ్డి కి శాలువ కప్పి సన్మానించారు. అచ్చం నాయుడు కి కేశవరెడ్డి వెంకటేశ్వర స్వామి ప్రతిమని అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయనతోపాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్ మురళి మంత్రి నీ కలిశారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు భోజనం అందించడమే ప్రభుత్వ లక్ష్యం... ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి: తాండూర్ జనం రిపోర్టర్: తాండూర్నియోజకవర్గ పరిధిలో గల ప్రభుత్వ పాఠశాలకు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా వంటపాత్రల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి నియోజకవర్గ పరిధిలో గల దాదాపు 256 ప్రభుత్వ పాఠశాలకు తాండూరు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలోవంట పాత్రలను ఏజెన్సీ సభ్యులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు పూర్తి స్థాయిలో నమ్మకం ఏర్పడే విధంగా ముఖ్యమంత్రి నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని అన్నారు..రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా పాఠశాలలు ప్రారంభమైన మొదటి రోజే పాఠ్యపుస్తకాల పంపిణీ చేయడం జరుగుతుంది.. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇప్పటికే పాఠశాలకు ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని,దీనితో పాటు నాణ్యమైన భోజనం అందించాలనే ఉద్దేశంతో దాదాపు 256 పాఠశాలకు వంట పాత్రలను పంపిణీ చేయడం కూడా హర్షించదగ్గ విషయమని అన్నారు..

## కూటమి పార్టీకి, ప్రభుత్వఅధికారులకు అవినీతి మరకలు

### ప్రభుత్వ భూమిని ప్లాట్లు వేసి అమ్ముకుంటున్న అధికారులు అదీప్ రాజు

పెందుర్తి జనం రిపోర్టర్:మండలం సుజాతనగర్ లో 163 సర్వే నెంబర్ లో చెరువు కబ్జా విషయంలో ప్రభుత్వ అధికారులు, కూటమి పార్టీ నేతలు సీరియస్ గా తీసుకోలేదు. మండలంలో కూటమి పార్టీలోని గ్రేడ్ వన్ నాయకులకు భారీగానే ముడుపులు ముట్టాయని అందుకే ప్రభుత్వ భూమి కబ్జా విషయంలో అధికారులపై ఒత్తిడి లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. రెవెన్యూ అధికారుల సైతం భారీగానే ముడుపులు తీసుకుని ప్రభుత్వ భూమిని కబ్జాదారులకు ధారా దత్తం చేశారని స్థానికులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. చిన్న ముసిడివాడ సమీపంలో పేదవాళ్లు ఒకటి, రెండు పాకలు వేసుకుంటే బుల్డోజర్లతో వచ్చే ప్రభుత్వ అధికారులు 50 పాకలు రాత్రికి రాత్రి 12 షెడ్లు నిర్మాణం చేస్తే ప్రభుత్వ అధికారులు కన్నెత్తి కూడా చూడడం లేదు. స్థానిక ఎమ్మార్వో కనుసన్నలతో అధికారులను, కూటమి పార్టీ నాయకులను మేనేజ్ చేస్తున్నారని ప్రజల కోడయి కూస్తున్నారు. స్థానిక తొంబై ఏడవ వార్డు కార్పొరేటర్ దగ్గర నుండి నియోజకవర్గ ఎమ్మెల్యే వరకు లంచాలతో మేనేజ్ చేయడం వలన ఇక్కడ ప్రభుత్వ భూమిని గాలికి వదిలేసారని ప్రజలు విమర్శిస్తున్నారు. గత ప్రభుత్వంలో కంటికి రెప్పలా కాపాడి 40 లక్షల రూపాయల ఖర్చుపెట్టి చెరువును శుద్ధి చేసి వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి మధ్యలో పార్కును అభివృద్ధి చేయాలని సంకల్పంతో భూమిని కాపాడుకుంటూ వస్తే అదే భూమిని ప్రభుత్వ అధికారులు, కూటమి పార్టీ నేతలు ప్లాట్లుగా విభజించి అమ్ముకుంటున్నారని పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అన్నమరెడ్డి అదీప్ రాజు బహిరంగంగా మీడియా సమావేశంలో చెప్పారు. దీనిపై కూటమినేతలు ఎందుకు స్పందించడం లేదు అనేది బహిరంగ ప్రశ్న. ఎన్ని ఆరోపణలు వచ్చినప్పటికీ పైసా మే పరమాత్మ అన్నట్టుగా ప్రభుత్వ అధికారులు, కూటమి నేతలు అందిన కాడికి దండుకుంటున్నారని, రాష్ట్రస్థాయిలో నేతలు స్పందించి 163 సర్వే నెంబరు కబ్జాకు కారకులైన అధికారులపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు.


## ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచాలి



చొప్పదండి,జనం రిపోర్టర్:మండలంలోని రుక్మాపూర్ గ్రామపంచాయితీ కార్యాలయంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ అధ్యక్షతన జరిగిన డా? ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట గ్రామసభకు అతిథిగా పాల్గొన్న తాజామాజీ ఎం పి పి చిలుక రవీందర్ సభనుద్దేశించి వారు మాట్లాడుతూ....ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు విద్యాశాఖ రాష్ట్రవ్యాప్తంగా నేడు ఈ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంబించింది. అందుకుగాను నేటి బడిబాట గ్రామసభను మొదలుకొని ఈ నెల 19వ తేదీ వరకు పలువిధములుగా కార్యక్రమాలను జరుపుకోవడం జరుగుతుందని జరిగే ఈకార్యక్రమాలకు గ్రామస్థాయి అధికారులు, ప్రజాప్రతినిదులు, ప్రజలందరి సహాయసహకారాలతో ప్రభుత్వ మార్గదర్శకాలను సంపూర్ణ రీతిలో పూర్తి చేసుకొని ప్రభుత్వ బడుల్లో ప్రవేశాలను పెంచుకొనే లక్ష్యంగా, సర్కారీ స్కూళ్ళపై విశ్వాసం పెంచేలా, విద్యాప్రమాణాలను వివరిస్తూ నూతన ప్రవేశాలను పెంచేలా అందరం కృషిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాద్యాయిని,ఉపాద్యాయులు, గ్రామ కార్యదర్శి శ్రీమతి మాచెర్ల విజయ, మాజీ సర్పంచ్ కర్రె శ్రీనివాస్, వి వో లు కవిత,మంగ, ఫీల్డ్ అసిస్టెంట్ అంజలీ దేవి, పురప్రముఖులు నెరుమట్ల మోహన్, కార్యలయ సిబ్బంది లంక రాజేందర్ గ్రామప్రజలు మొదలగు వారు పాల్గొన్నారు.

## ఇందుర్తి రెవెన్యూ సదస్సులో రికార్డ్ స్థాయిలో ఒక్కరోజే 500 దరఖాస్తులు ...

### రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్న తహసిల్దార్ ముద్దసాని రమేష్ ...



చిగురుమామిడి (జనం రిపోర్టర్) చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలోని రైతు వేదికలో రెండవ రోజు శుక్రవారం ఏర్పాటు చేసిన భూభారతి రెవెన్యూ సదస్సులో శుక్రవారం ఒక్కరోజు రికార్డ్ స్థాయిలో 500 దరఖాస్తులు రావడం జరిగింది తహసిల్దార్ ముద్దసాని రమేష్ మాట్లాడుతూ భూ భారతి చట్టంతో భూ సమస్యలు పూర్తిగా పరిష్కారం అవుతాయని,భూమి యజమానులకు పూర్తి హక్కులు కల్పించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని అమలు చేస్తుందని తాసిల్దార్ పేర్కొన్నారు.రెవెన్యూ సదస్సులో రైతులు దరఖాస్తు చేసుకున్న సమస్యపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి పరిష్కరిస్తామని తెలిపారు.ఇందుర్తి రెవెన్యూ పరిధిలోని గాగిరెడ్డిపల్లె, ఓగులాపూర్,గునుకులపల్లె గ్రామాల్లోని భూ సమస్యలు ఎక్కువ ఉండడంతో రైతుల నుండి మొదటి రోజు 277దరఖాస్తులు రెండవ రోజు రికార్డ్ స్థాయిలో 500 దరఖాస్తులు రెండు రోజులు మొత్తం కలిపి 777 దరఖాస్తులు స్వీకరించినట్లు తహసిల్దార్ రమేష్ వివరించారు. ఈ ఇందుర్తి రెవెన్యూ గ్రామంలో రెండు రోజులపాటు రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్టు తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులో డిప్యూటీ తహసిల్దార్ స్వరూప రాణి, ఆర్ఐ,తారా దేవి,రెవిన్యూ ఉద్యోగులు అనిల్ ప్రవీణ్ సతీష్ శ్వేత అనిత లక్ష్మణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం

# చట్టసభలకూ పరిమితులు!

## (విశ్లేషణ)

నిబద్ధత, సచ్ఛీలత, నిబంధనలపట్ల సంపూర్ణ అవగాహన కలిగినవారి సారథ్యంలో చట్టసభలుంటే అలాంటిచోట ఆరోగ్యవంతమైన చర్చలు జరుగుతాయి. ప్రజాస్వామ్యానికి ఆ సభ తలమానికమవు తుంది. కానీ అధికార పక్షానికి వంతపాడేవారు, వారి ఇష్టారాజ్యానికి పక్కతాళం వేసేవారు అధ్యక్ష స్థానాల్లో కూర్చుంటున్నారు. తాము ఎవరికీ జవాబుదారీ కాదన్నట్టు ప్రవర్తిస్తున్నారు. అలాంటి బాపతు నేతలకు ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చెంపపెట్టు. తనను బిహార్ శాసనమండలి నుంచి బహిష్కరించటాన్ని సవాలుచేస్తూ ఆర్జేడీ సభ్యుడు సునీల్ కుమార్ సింగ్ దాఖలు చేసిన పిటిషన్‌ను అంగీకరిస్తూ ఆయన్ను తక్షణం సభలోకి అనుమతించాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. సభ్యుల అనుచిత ప్రవర్తనకు తగిన శిక్ష ఉండాలితప్ప మితిమీరకూడదని తేల్చిచెప్పింది. నిరుడు మార్చిలో గవర్నర్ ప్రసంగిస్తున్న సమయంలోనూ, ఆ తర్వాత ఆ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంలోనూ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌పై సునీల్ కుమార్ సింగ్ అవమానకరమైన వ్యాఖ్యలు చేశారన్నది అభియోగం. పాము కుబుసం విడిచినట్టు తరచు రాజకీయ అభిప్రాయాలు మార్చుకోవటం నితీశ్‌కు అలవాటని, ఇప్పటికి తొమ్మిదిసార్లు ముఖ్యమంత్రి అయినా ఎమ్మెల్యేగా ప్రజలనుంచి ఎన్నిక కాలేదని సునీల్‌కుమార్ సింగ్ విమర్శించారు. అధికారమే పరమావధిగా ఒకసారి యూపీఏ, మరోసారి ఎన్డీయే కూటములతో చెలిమి చేయటాన్ని ఎద్దేవా చేస్తూ ఆయన్ను 'పాల్టూరామ్' అని హేళన చేశారు. దీంతో ఈ వ్యాఖ్యలను ఎథిక్స్ కమిటీకి నివేదించారు. సునీల్ తప్పు చేశారని ఎథిక్స్ కమిటీ నిర్ధారించి సభా బహిష్కారానికి సిఫార్సుచేసింది. శాసనమండలి దీన్ని ఆమోదించి ఆయన్ను బహిష్కరిస్తూ తీర్మానించింది. మన రాజ్యాంగం కార్యనిర్వాహక వ్యవస్థ, శాసన వ్యవస్థ, న్యాయవ్యవస్థల మధ్య అధికారాల విభజన చేసింది. చట్టసభలకు ప్రత్యేక హక్కులుంటాయని, వాటి కార్యకలాపాల్లో లేదా నిర్ణయాల్లో న్యాయవ్యవస్థ జోక్యం చేసుకోరాదని సభాధ్యక్షులు భావిస్తుంటారు. ముఖ్యంగా ఫిరాయింపులపై వచ్చే ఫిర్యాదుల్ని ఎటూ తేల్చకుండా వదిలేస్తూ తమను ప్రశ్నించరాదంటున్నారు. చిన్న చిన్న కారణాలకు కూడా విపక్ష ఎమ్మెల్యేలను సస్పెండ్ చేయటం, బహిష్కరణ వేటు వేయటం వంటివి రివాజయ్యాయి. కేవలం పాలకపక్ష ప్రయోజనాలను నెరవేర్చటం కోసమే స్పీకర్లు ఇలా ఇష్టాను సారం ప్రవర్తిస్తున్నారు. నిజమే... రాజ్యాంగంలోని 212(1) అధికరణ ప్రకారం చట్టసభల కార్యకలా పాల్లో అక్రమాలు చోటుచేసుకున్నాయన్న ఆరోపణతో ఆ కార్యకలాపాల చెల్లుబాటును న్యాయ స్థానాల్లో సవాలు చేయటానికి వీల్లేదు. నిర్వహణ సంబంధమైన అంశాల్లో న్యాయస్థానాల జోక్యంనుంచి చట్టసభలకు ఇది రక్షణనిస్తుంది. అయితే ఆ కార్యకలాపాల్లో భాగంగా తీసుకునే నిర్ణయాల్లో రాజ్యాంగ విరుద్ధత కనబడినప్పుడు వాటిని సమీక్షించే అధికారం న్యాయస్థానాలకు ఉంటుందన్నది నిపుణుల వాదన. తాజా కేసులో జరిగింది ఇదే. సునీల్ కుమార్ సింగ్ పిటిషన్‌కు అసలు విచార ణార్హత లేదని, 212(1) అధికరణ న్యాయవ్యవస్థ జోక్యాన్నుంచి తమకు రక్షణనిస్తున్నదని శాసన మండలి తరఫు న్యాయవాది వాదించారు. సర్వోన్నత న్యాయస్థానం దీన్ని అంగీకరించలేదు. చట్ట సభల కార్యకలాపాలు వేరు, అందులో తీసుకునే నిర్ణయాలు వేరు అని స్పష్టం చేసింది. చట్టసభల నిర్ణయాలు వ్యక్తుల ప్రాథమిక హక్కుల్ని ప్రభావితం చేసినప్పుడు వాటిని సమీక్షించే అధికారం న్యాయస్థానాలకు ఉంటుందని తెలిపింది. అంతేకాదు... సునీల్‌కుమార్ సింగ్‌ను బహిష్కరిస్తూ తీసు కున్న ఎథిక్స్ కమిటీ నిర్ణయం పాలనాపరమైన చర్యే తప్ప శాసనవ్యవస్థ కార్యకలాపంగా పరిగణించలేమని తేల్చింది. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులతో కూడిన చట్టసభ నియంత పోకడలు పోకూడదు. మెజారిటీ ఉందన్న సాకుతో విపక్ష సభ్యుల గొంతు నొక్కడానికీ, వారిపై కఠిన చర్యలకు ఉపక్రమించటానికీ ప్రయత్నించకూడదు. ఆ పరిస్థితులు తలెత్తితే న్యాయస్థానాలుమౌనంగా ఊరుకోబోవని తాజా తీర్పు తేటతెల్లం చేసింది. చట్టసభ కార్యకలాపాలు సాఫీగా సాగటానికి అనువైన నిబంధనలు రూపొందించుకొనేందుకు రాజ్యాంగంలోని 208వ అధికరణ అధికారమిస్తోంది. సభ క్రమశిక్షణగా నడవటానికి ఎలాంటి నిబంధనలుండాలో, వాటిని ఉల్లంఘించినప్పుడు ఏయే చర్యలు తీసుకోవాలో ఈ నిబంధనలు నిర్దే శిస్తాయి. అయితే నిబంధనల అమలు పర్యవేక్షణకు ఏర్పడిన కమిటీలు తీసుకునే నిర్ణయాలు పాలనాసంబంధ పరిధిలోకి వస్తాయని గుర్తించటం తప్పనిసరని తాజా తీర్పు చెబుతోంది. ఆ నిర్ణయాలకు మెజారిటీ ఆమోదం ఉందా లేదా అనే అంశంతో దీనికి సంబంధం లేదు. ఒక చర్యకు ప్రతిగా తీసుకునే ఏ నిర్ణయమైనా హేతుబద్ధతకూ, తార్కికతకూ లోబడివుండటం అవసరం. పిచ్చు కపై బ్రహ్మాస్త్రం తరహాలో అధికారం ఉంది కదా అని ఏమైనా చేస్తామంటే ప్రజాస్వామ్యంలో చెల్లదు. చట్టసభలు ఇష్టానుసారం వ్యవహరించే రోజులు పోయాయి. సభానిర్వహణ సవ్యంగా జర గటం, క్రమశిక్షణ కట్టుతప్పకుండా చూడటం అవసరమే. కానీ అందుకోసం అమలుచేసే చర్యలు అతిగా ఉండకూడదు. సభ్యులు పరిధి మీరారని భావించినప్పుడు అభిశంసించడం, మందలించడం, నిర్దిష్ట కాలానికి సభనుంచి సస్పెండ్ చేయడంవంటి అవకాశాలున్నాయి. కానీ విచక్షణ మరిచి నేరుగా బహిష్కరణ వేటు వేయటం అతిగా వ్యవహరించటమే అవుతుంది. ఎథిక్స్ కమిటీల నిర్ణ యాలు పాలనానిర్వహణ కిందికే వస్తాయని, వాటిపై న్యాయసమీక్ష తప్పదని సుప్రీంకోర్టు నిర్ణయించటం హర్షించదగ్గది. నియంతృత్వ పోకడలు పోయే పాలకపక్షాలకు ఈ తీర్పు చెంపపెట్టు.

# జపాన్ ప్రైవేటు సంస్థ 'ఐస్పేస్' మూన్ మిషన్ విఫలం..

ల్యాండర్‌తో తెగిన సంబంధాలు

జపాన్‌కు చెందిన ప్రైవేట్ అంతరిక్ష సంస్థ 'ఐస్పేస్' చంద్రయాత్రలో అపశ్రుతి

చంద్రుడిపై దిగే సమయంలో 'రెసిలెన్స్' ల్యాండర్‌తో కమ్యూనికేషన్ పూర్తిగా కట్

ఈ ఉదయం 8 గంటలకు సంబంధాలు తెగిపోయాయని ఐస్పేస్ వెల్లడి

ల్యాండర్‌ను తిరిగి సంప్రదించడం అసాధ్యమని, మిషన్ ముగిసినట్లు ప్రకటన

ఐస్పేస్ సంస్థకు ఇది వరుసగా రెండో వైఫల్యం


Image credit: ispace-inc.com

ఢిల్లీ: జపాన్‌కు చెందిన ప్రైవేటు అంతరిక్ష పరిశోధన సంస్థ 'ఐస్పేస్' చేపట్టిన చంద్రుడి యాత్ర మరోసారి విఫలమైంది. చంద్రుడి ఉపరితలంపై సురక్షితంగా ల్యాండ్ అవ్వాలన్న వారి ఆశలు ఆవిరయ్యాయి. సంస్థ ప్రయోగించిన 'రెసిలెన్స్' అనే ల్యాండర్ జాబిల్లిపై దిగే కీలక సమయంలో భూ నియంత్రణ కేంద్రంతో సంబంధాలు కోల్పోయింది. ఈ విషయాన్ని ఐస్పేస్ మిషన్ కంట్రోలర్లు శుక్రవారం అధికారికంగా ప్రకటించారు. ఈ ఉదయం 8 గంటల సమయంలో 'రెసిలెన్స్' ల్యాండర్‌తో కమ్యూనికేషన్ పూర్తిగా నిలిచిపోయినట్లు ఐస్పేస్ తెలిపింది. తెగిపోయిన సంబంధాలను పునరుద్ధరించే ప్రయత్నాలు ఫలించలేదని, ఇక అది సాధ్యం కాదని నిర్ధారణకు వచ్చినట్లు పేర్కొంది. దీంతో, ఈ మూన్ మిషన్‌ను ముగించినట్లు వారు ప్రకటించారు. ల్యాండర్ విఫలం కావడానికి గల కచ్చితమైన కారణాలను అన్వేషిస్తున్నామని ఐస్పేస్ వ్యవస్థాపకుడు, సీఈవో తకేషి హకమడ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది జనవరిలో అమెరికాకు చెందిన స్పేస్‌ఎక్స్ సంస్థకు చెందిన ఫాల్కన్ 9 రాకెట్ ద్వారా 'రెసిలెన్స్' ల్యాండర్‌ను ప్రయోగించారు. సుమారు ఐదు నెలల సుదీర్ఘ ప్రయాణం అనంతరం మేలో ఈ వ్యోమనౌక చంద్రుడి కక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశించింది. ముందుగా నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం ఈ ల్యాండర్ చంద్రుడి ఉపరితలంపై 'మేర్ ఫ్రిగోరిస్' (చలి సముద్రం) అనే నిర్దిష్ట ప్రదేశంలో సాఫ్ట్‌గా ల్యాండ్ అవ్వాల్సి ఉంది. అయితే, చంద్రుడి కక్ష్య నుంచి విడిపోయి ల్యాండింగ్ ప్రదేశం వైపు వెళ్తున్న సమయంలోనే మిషన్ కంట్రోల్ కేంద్రానికి ల్యాండర్‌తో ఉన్న అన్ని రకాల సంబంధాలు తెగిపోయాయి. కాగా, చంద్రుడిపైకి ల్యాండర్‌ను పంపేందుకు ఐస్పేస్ సంస్థ ప్రయత్నించడం ఇది రెండవసారి. 2023లో కూడా ఇలాంటి ఒక ప్రయోగాన్ని చేపట్టగా, అప్పుడు కూడా అది విఫలమైంది. ఇదిలా ఉంటే, చంద్రుడిపై విజయవంతంగా కాలుమోపిన ఐదో దేశంగా జపాన్ ఇప్పటికే చరిత్ర సృష్టించిన విషయం తెలిసిందే. గత ఏడాది జపాన్ ప్రభుత్వ అంతరిక్ష సంస్థ ప్రయోగించిన స్మార్ట్ ల్యాండర్ ఫర్ ఇన్వెస్టిగేటింగ్ మూన్ (స్లిమ్) అనే ల్యాండర్ చంద్రుడిపై సురక్షితంగా దిగింది. అయితే, ప్రైవేటు సంస్థ ఐస్పేస్ ప్రయత్నాలు మాత్రం ఇంకా ఫలించలేదు.

# బెంగళూరు తొక్కిసలాట కేసు.. ఎవరీ నిఖిల్ సోసాలె?

ఆర్సీబీ మార్కెటింగ్, రెవెన్యూ హెడ్ నిఖిల్ సోసాలె అరెస్ట్

రెండేళ్లుగా ఆర్సీబీ మార్కెటింగ్, రెవెన్యూ విభాగానికి అధిపతిగా సోసాలె

ముంబైకి వెళ్తుండగా విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్న పోలీసులు






ఆర్సీబీ విజయోత్సవాల్లో జరిగిన తొక్కిసలాటకు సంబంధించిన కేసులో బెంగళూరు ఫ్రాంచైజీకి చెందిన నలుగురు అధికారులను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిలో ఆర్సీబీ మార్కెటింగ్, రెవెన్యూ విభాగం చీఫ్ నిఖిల్ సోసాలె కూడా ఉన్నారు. తొక్కిసలాట ఘటనపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గురువారం తీవ్రంగా స్పందించారు. బాధ్యులైన ఆర్సీబీ ప్రతినిధులను తక్షణమే అరెస్ట్ చేయాలని ఆదేశించారు. దీంతో పోలీసులు హత్యాయత్నం కిందకు రాని నేరం (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ క్రమంలో నిఖిల్ సోసాలెను ఈ ఉదయం సుమారు 6:30 గంటలకు బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్నారు. ఆయనతోపాటు ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ డీఎన్‌ఏ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన మరో ముగ్గురు సభ్యులను కూడా అరెస్ట్ చేశారు.

ఎవరీ నిఖిల్ సోసాలె?

నిఖిల్ సోసాలె రెండేళ్లుగా ఆర్సీబీ మార్కెటింగ్, రెవెన్యూ విభాగానికి అధిపతిగా వ్యవహరిస్తున్నారు. ఆయన లింక్డ్ఇన్ ప్రొఫైల్ ప్రకారం సోసాలె వాస్తవానికి ఆర్సీబీ యాజమాన్య సంస్థ అయిన యునైటెడ్ స్పిరిట్స్ లిమిటెడ్ (యూఎస్ఎల్)ను నిర్వహిస్తున్న డయాజియో ఇండియా ఉద్యోగి. మాజీ యజమాని విజయ్ మాల్యా వైదొలిగిన తర్వాత ఆర్సీబీకి యూఎస్ఎల్ పూర్తిస్థాయి యజమానిగా మారింది. బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న సోసాలె 13 ఏళ్లుగా డయాజియో సంస్థలో పనిచేస్తున్నారు. ఈ సమయంలో ఆయన ఆర్సీబీ ఫ్రాంచైజీతో చాలా దగ్గరగా పనిచేసినట్లు తెలుస్తోంది. ఆర్సీబీ బ్రాండ్ డిజైన్, వ్యూహరచనలో సోసాలె కీలక పాత్ర పోషిస్తున్నారని సమాచారం. గతంలో ఆయన ఆర్సీబీలో బిజినెస్ పార్ట్‌నర్‌షిప్స్ విభాగానికి కూడా హెడ్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. తరచూ విరాట్ కోహ్లీ భార్య అనుష్క శర్మతో కలిసి ఆర్సీబీ ప్రైవేట్ బాక్సుల్లో సోసాలె కనిపిస్తుంటారు. ఇన్‌స్టాగ్రామ్‌లో విరాట్ కోహ్లీ కూడా ఆయన్ను ఫాలో అవుతున్నారు. ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌లాండ్‌లో ఉన్న జేమ్స్ కుక్ యూనివర్సిటీ నుంచి ఆయన డబుల్ మేజర్ పూర్తి చేశారు. ఆర్సీబీ మార్కెటింగ్, వ్యాపార వ్యూహాల్లో సంవత్సరాలుగా పాలుపంచుకుంటున్నందున, ఫ్రాంచైజీ తొలిసారి ఐపీఎల్ టైటిల్ గెలిచిన సందర్భంగా ఏర్పాటు చేసిన బస్ పరేడ్ నిర్వహణలో సోసాలె పాత్ర ఉండి ఉండవచ్చని భావిస్తున్నారు. అలాగే, ఆటగాళ్లు, ఫ్రాంచైజీ అధికారుల మధ్య సమన్వయకర్తగా కూడా ఆయన వ్యవహరించి ఉండవచ్చని తెలుస్తోంది. సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ అక్షయ్ నేతృత్వంలో ఆపరేషన్ నిర్వహించి నిందితులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. అరెస్టయిన వారిని నేడు క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్ (సీఐడీ)కి అప్పగించే అవకాశం ఉంది.

# నేను పారిపోయానని అనండి ఒప్పుకుంటాను.. కానీ దొంగ అంటే మాత్రం ఒప్పుకొనేదే లేదు: విజయ్ మాల్యా

ముందే ఖరారైన పర్యటనలో భాగంగానే విడిచిపెట్టానన్న మాల్యా

'దొంగ' అనే పదం ఎక్కడి నుంచి వచ్చిందని ప్రశ్న

న్యాయమైన విచారణకు హామీనిస్తే భారత్‌కు వస్తానని హామీ

ఎయిర్‌లైన్స్ పతనానికి 2008 నాటి ఆర్థిక సంక్షోభమే కారణమని వెల్లడి



ఢిల్లీ: సుమారు రూ. 9,000 కోట్లకు పైగా మోసం, మనీలాండరింగ్ ఆరోపణలతో భారత్‌లో వాంటెడ్‌గా ఉన్న వ్యాపారవేత్త విజయ్ మాల్యా మరోసారి వార్తల్లోకి ఎక్కారు. పారిశ్రామికవేత్త రాజ్ షమానీతో నాలుగు గంటల పాటు సాగిన ఒక పాడ్‌కాస్ట్ సంభాషణలో ఆయన తనపై ఉన్న కేసులు, వివాదాస్పద రీతిలో భారత్ విడిచి వెళ్లడం, చట్టపరమైన పోరాటాలు, కింగ్ ఫిషర్ ఎయిర్ లైన్స్ పతనం, తనను 'దొంగ' అని పిలవడం వంటి అంశాలపై స్పందించారు. "మార్చి (2016) తర్వాత భారత్ కు వెళ్లనందుకు నన్ను పరారీలో ఉన్న వ్యక్తి అనొచ్చు. నేను పారిపోలేదు, ముందే ఖరారైన పర్యటనలో భాగంగానే భారత్ నుంచి బయటకు వెళ్లాను. సరే, నేను సరైనవని భావించే కారణాల వల్ల తిరిగి రాలేదు, కాబట్టి మీరు నన్ను పరారీలో ఉన్న వ్యక్తి అని పిలవాలనుకుంటే పిలవండి, కానీ 'దొంగ' అనే మాట ఎక్కడి నుంచి వస్తోంది? అసలు 'దొంగతనం' ఎక్కడ జరిగింది?" అని మాల్యా పాడ్‌కాస్ట్ లో ప్రశ్నించారు. 2016 నుంచి యూకేలో నివసిస్తున్న మాల్యా విదేశాల్లో ఉండటం వల్ల తన న్యాయపరమైన చిక్కులు మరింత తీవ్రమయ్యాయా అనే అంశంపైనా వ్యాఖ్యానించారు. "భారత్ లో నాకు న్యాయమైన విచారణ, గౌరవప్రదమైన ఉనికి లభిస్తుందన్న హామీ ఉంటే మీరు చెప్పింది నిజమే కావచ్చు, కానీ నాకు ఆ హామీ లేదు" అని ఆయన అన్నారు. న్యాయబద్ధమైన విచారణకు హామీ ఇస్తే భారత్ కు తిరిగి వస్తారా? అని ప్రశ్నించగా "నాకు అలాంటి హామీ లభిస్తే కచ్చితంగా దాని గురించి ఆలోచిస్తాను" అని మాల్యా బదులిచ్చారు. అప్పగింత కేసులో యూకే హైకోర్ట్ ఆఫ్ అప్పీల్ ఇచ్చిన తీర్పును ఆయన ఉటంకిస్తూ భారతీయ జైళ్లలోని పరిస్థితులు యూరోపియన్ మానవ హక్కుల కన్వెన్షన్‌లోని ఆర్టికల్ 3ను ఉల్లంఘిస్తున్నాయని తేలిందని చెప్పారు. "అందువల్ల వారిని వెనక్కి పంపలేరు" అని పేర్కొంటూ తనకు కూడా అలాంటి ఆందోళనలు ఉన్నాయని పరోక్షంగా పేర్కొన్నారు. ఈ ఇంటర్వ్యూలో మాల్యా చేసిన వ్యాఖ్యలపై భారత ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించలేదు.

కింగ్ ఫిషర్ ఎయిర్ లైన్స్ సంక్షోభం

కింగ్ ఫిషర్ ఎయిర్ లైన్స్ పతనం గురించి మాల్యా మాట్లాడుతూ 2008 నాటి ప్రపంచ ఆర్థిక సంక్షోభం ఇందుకు ఒక ప్రధాన కారణమని తెలిపారు. "మీరు లెమాన్ బ్రదర్స్ గురించి విన్నారా? ప్రపంచ ఆర్థిక సంక్షోభం గురించి విన్నారు కదా? అది భారత్ పై ప్రభావం చూపలేదా? కచ్చితంగా చూపింది" అని షమానీతో అన్నారు. "ప్రతి రంగం దెబ్బతింది. డబ్బు ఆగిపోయింది. భారత రూపాయి విలువ కూడా దెబ్బతింది" అని ఆయన వివరించారు. "నేను శ్రీ ప్రణబ్ ముఖర్జీ వద్దకు వెళ్లి నాకు ఒక సమస్య ఉందని చెప్పాను. కింగ్ ఫిషర్ ఎయిర్ లైన్స్ కార్యకలాపాలు తగ్గించుకోవాలి, విమానాల సంఖ్యను తగ్గించాలి, ఉద్యోగులను తొలగించాలి, ఎందుకంటే ఈ కుంగిపోయిన ఆర్థిక పరిస్థితుల్లో కార్యకలాపాలు కొనసాగించలేను" అని చెప్పారు. అయితే, కార్యకలాపాలు తగ్గించవద్దని, బ్యాంకులు మద్దతు ఇస్తాయని ఆయన తనకు సలహా ఇచ్చారని గుర్తు చేసుకున్నారు.

న్యాయపరమైన చిక్కులు

మాల్యాకు న్యాయపరమైన చిక్కులు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ 9న భారతీయ స్టేట్ బ్యాంక్ సహా భారతీయ రుణదాతల కన్సార్టియంకు చెల్లించాల్సిన రూ. 11,101 కోట్ల రుణానికి సంబంధించి లండన్ హైకోర్టు జారీ చేసిన దివాలా ఉత్తర్వులపై చేసిన అప్పీల్‌ను ఆయన కోల్పోయారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో మాల్యా కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. వాస్తవంగా చెల్లించాల్సిన రూ. 6,200 కోట్లకు బదులుగా బ్యాంకులు ఇప్పటికే రూ. 14,000 కోట్లు రాబట్టుకున్నాయని తన న్యాయవాది ద్వారా వాదించారు. రాబట్టుకున్న మొత్తానికి సంబంధించిన వివరణాత్మక లెక్కలను అందించాలని రుణదాతలను ఆదేశించాలని ఆయన కోర్టును అభ్యర్థించారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ ఆర్. దేవదాస్ నేతృత్వంలోని ధర్మాసనం సంబంధిత బ్యాంకులకు, రుణ రికవరీ అధికారులకు నోటీసులు జారీ చేసింది. అయినప్పటికీ 2012లో కార్యకలాపాలు నిలిపివేసిన కింగ్ ఫిషర్ ఎయిర్ లైన్స్‌కు సంబంధించిన ఆర్థిక నేరాలకు గాను విచారణ ఎదుర్కోవడానికి మాల్యాను తీసుకొచ్చేందుకు భారత అధికారులు తమ ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు.

# ఆర్బీఐ గుడ్ న్యూస్.. తగ్గనున్న ఇంటి, ఇతర రుణాల ఈఎంఐలు

ఢిల్లీ: దేశ ప్రజలకు, ముఖ్యంగా రుణ గ్రహీతలకు భారతీయ రిజర్వు బ్యాంక్ (ఆర్బీఐ) గుడ్ న్యూస్ చెప్పింది. కీలకమైన రెపో రేటును గణనీయంగా తగ్గించింది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలోని ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) ఈ ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. రెపో రేటును ఏకంగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో కొత్త రేటు 5.5 శాతానికి చేరింది. ఈ నిర్ణయం వల్ల దీర్ఘకాలిక రుణాలు, ముఖ్యంగా గృహ రుణాలు తీసుకున్న వారికి ఈఎంఐల భారం తగ్గే అవకాశం ఉంది.

ఏకగ్రీవ నిర్ణయంతో ఆమోదం

ప్రతి రెండు నెలలకోసారి జరిగే ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో ఈ నిర్ణయాన్ని ఏకగ్రీవంగా తీసుకున్నట్లు ఆర్బీఐ వర్గాలు వెల్లడించాయి. ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రస్తుత ద్రవ్యోల్బణం, ఆర్థిక వృద్ధిరేటు అంచనాలు, అంతర్జాతీయ ఆర్థిక పరిణామాలపై లోతైన చర్చ జరిగిన అనంతరం వడ్డీ రేట్ల తగ్గింపునకు కమిటీ సభ్యులందరూ ఆమోదం తెలిపారు. ఈ తగ్గింపు తక్షణమే అమల్లోకి వస్తుందని ఆర్బీఐ స్పష్టం చేసింది.

గృహ కొనుగోలుదారులకు ప్రయోజనం

ఆర్బీఐ తీసుకున్న ఈ నిర్ణయం రుణగ్రహీతలకు, ప్రత్యేకించి ఇల్లు కొనాలనుకునే వారికి పెద్ద ఊరటనిస్తుందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. రెపో రేటు తగ్గడం వల్ల బ్యాంకులు తాము ఇచ్చే రుణాలపై వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉంది. దీని ఫలితంగా గృహ రుణాలు, వాహన రుణాలు, వ్యక్తిగత రుణాలపై నెలవారీ వాయిదాలు (ఈఎంఐలు) తగ్గుముఖం పడతాయి. ఇది వినియోగదారుల కొనుగోలు శక్తిని పెంచి, ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతమిస్తుందని భావిస్తున్నారు.

ప్రపంచ సవాళ్లున్నా భారత్ వృద్ధిపథంలోనే: ఆర్బీఐ గవర్నర్

ఈ సందర్భంగా ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మాట్లాడుతూ ప్రపంచ ఆర్థిక పరిస్థితి ఇంకా కొంత బలహీనంగానే ఉందని, ప్రపంచ వాణిజ్య అంచనాలను కూడా తగ్గించారని గుర్తుచేశారు. అయినప్పటికీ, భారతదేశం వేగంగా వృద్ధి చెందుతూనే ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. "భారతదేశ ఆర్థిక బలానికి ఐదు కీలక రంగాల్లోని పటిష్టమైన ఆర్థిక స్థితిగతులే కారణం. భారత ఆర్థిక వ్యవస్థ స్థానిక, విదేశీ పెట్టుబడిదారులకు అపారమైన అవకాశాలను అందిస్తోంది. మనం ఇప్పటికే వేగంగా అభివృద్ధి చెందుతున్నాం, భవిష్యత్తులో మరింత వేగంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నాం" అని గవర్నర్ సంజయ్ మల్హోత్రా వివరించారు. ఈ నిర్ణయం దేశ ఆర్థిక ప్రగతికి మరింత దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## రాజ్యసభకు నామినేషన్ సమర్పించిన కమల్‌హాసన్



చెన్నై : మక్కల్ నీది మయ్యమ్ (ఎంఎన్ఎం) అధ్యక్షులు, నటుడు కమల్‌హాసన్ శుక్రవారం రాజ్యసభకు నామినేషన్ సమర్పించారు. రాష్ట్రముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్, ఉపముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ల సమక్షంలో చెన్నైలోని సచివాలయంలో ఆయన నామినేషన్ పత్రాలు సమర్పించారు. డీఎంకె మిత్రపక్షాల విసికె నేత తిరుమావలవన్, ఎండీఎంకె లీడర్ వైకో, తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షులు సెల్వ పెరుంధగైలు కూడా హాజరయ్యారు. డీఎంకెతో కుదిరిన ఒప్పందం ప్రకారం పార్లమెంట్ ఎగువ సభకు ఎంఎన్ఎంకి కేటాయించిన సంగతి తెలిసిందే. కమల్‌హాసన్‌తో పాటు మరో ముగ్గురు డీఎంకె అభ్యర్థులు సల్మా, అడ్వకేట్ పి.విల్సన్, ఎస్.ఆర్.శివలింగంలు కూడా నామినేషన్లు సమర్పించారు. జూన్ 19న రాజ్యసభ ఎన్నికలు జరగనున్నాయి. 234మంది సభ్యులున్న తమిళనాడు అసెంబ్లీలో, ప్రతి అభ్యర్థికి రాజ్యసభ సీటు కోసం కనీసం 34 ఓట్లు అవసరం. 158మంది ఎమ్మెల్యేలతో (డీఎంకె133, కాంగ్రెస్ 17,విసికె4, సిపిఐ(యం) 2, సిపిఐ 2) డీఎంకె నేతృత్వంలోని ఇండియా బ్లాక్ నాలుగు సీట్లను సులభంగా గెలుచుకునే అవకాశం ఉంది.

## మీ హయాంలో మీ నాయకుడి సినిమానే వాయిదా వేసుకునే పరిస్థితి..




అమరావతి: ఎన్నికల ముందు 143 వాగ్దానాలతో పాటు ఈవీఎంలను లోబర్చుకుని చంద్రబాబు గెలిచారని, గెలిచి ప్రజలకు వెన్నుపోటు పొడుస్తున్నారని వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్ర శేఖర్ ఆరోపించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వెన్నుపోటు దినం రోజు పెద్ద ఎత్తున ప్రజలు రోడ్డు పైకి వచ్చారని చెప్పారు. ప్రతి కార్యక్రమంలో జగన్‌ని నిందిస్తున్నారు.. అవాకులు చెవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని.. దిగజారుడు మాటలు మాట్లాడటానికి సిగ్గు అనిపించడం లేదా? అని ప్రశ్నించారు. దళితులకు ఈ రాష్ట్రంలో అవమానం జరుగుతుందని ఆరోపించారు. రాష్ట్రంలో గంజాయి వ్యాపారం చేస్తుంది టీడీపీ వాళ్లే అని గంట శ్రీనివాసరావు మాట్లాడుతున్నారన్నారు. హోం మంత్రి అనితకు కులం కోటా లోనే మంత్రి పదవి వచ్చిందని విమర్శించారు. దళితులకు కొడితే హోం మంత్రి కేర్ లెస్ గా మాట్లాడుతున్నారన్నారు. పరిటాల సునీత ఇలాకాలో దళిత బాలిక పై నెల తరబడి అత్యాచారం చేశారని గుర్తు చేశారు. ఈ ఘటన మీకు కనపడటం లేదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా? అని వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్ర శేఖర్ ప్రశ్నించారు. "ఇచ్చిన హామీలను అమలు చేయని మీరు వెన్నుపోటు దారులు కాదా? విద్యార్థులు, మహిళలు, తల్లులను మోసం చేసింది మీరు కాదా? రైతులను మోసం చేసింది నిజం కాదా? మీ నాయకుడు కూడా సినిమా వాయిదా వేసుకునే పరిస్థితి ఏర్పడింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శాఖలో ఒక్కరికి ఉద్యోగం ఇప్పించారా? పవన్ కళ్యాణ్ అన్న నాగాబాబు కి ఉద్యోగం ఇప్పించారు. పంచాయతీ రాజ్ శాఖని నిర్వీర్యం చేస్తున్నారు." అని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.

## ప్రశ్నార్థకంగా మావోయిస్టుల భవితవ్యం..!



**న్యూఢిల్లీ,:** మావోయిస్టు పార్టీ నానాటికి ఒడిదుడుకులను ఎదుర్కొంటుంది ..పార్టీ అగ్ర నాయకులను కోల్పోతుంది.. పార్టీ కేంద్ర నాయకత్వం పట్టు తప్పు పోతుంది.. పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్కౌంటర్లో చనిపోగా ఇప్పుడు కిందిస్థాయి వాళ్లు కూడా ఎన్కౌంటర్లో చనిపోతున్నారు.. బతికున్న వాళ్లు చాలామంది లొంగిపోతున్నారు. మావోయిస్టు పార్టీ ఏర్పడిన వారు 44 మందితో కేంద్ర కమిటీ ఏర్పాటు అయింది ఇప్పుడు ఆ సంఖ్య 16కు తగ్గిపోయింది ఇందులో ఉన్నవాళ్లు చాలామంది ఎన్కౌంటర్లో చనిపోగా కొందరు వృద్ధాప్యంతో మృతిచెందారు.. ఆపరేషన్ కగార్ మొదలుపెట్టిన తర్వాత మావోయిస్టులకు ఊహించని విధంగా దెబ్బ తలుగుతుంది.. మావోయిస్టు కేంద్ర కమిటీల సభ్యులను టార్గట్టుగా చేసుకుని భద్రత బలగాలు కూబింగ్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నాయి. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవ రావు తో పాటు 26 మంది మృతి చెందిన ఘటన మరిచిపోక ముందే మరొక అగ్ర నాయకుడిని మావోయిస్టు పార్టీ కోల్పోయింది ..చర్చల సందర్భంగా కీలక పాత్ర పోషించిన సుధాకర్ అలియాస్ సింహాచలంని బీజాపూర్ లోని నేషనల్ పార్క్ అడవుల్లో మృతి చెందారు ..బీజాపూర్ లోని నేషనల్ పార్క్ సమీపంలో జరిగిన ఎన్కౌంటర్లో సుధాకర్ మరణించినట్లు భద్రత బలగాలు పేర్కొన్నాయి ..అయితే మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుల టార్గెట్ గానే ఈ కోబింగ్ ఆపరేషన్ చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు ..మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు అయిన గణేష్ తో పాటు సుధాకర్ మరికొంతమంది కీలక సభ్యులు సమావేశం అయ్యారని సమాచారంతో నేషనల్ పార్క్ నుంచి కూలింగ్ ఆపరేషన్ మొదలుపెట్టారు ..ఈ ఆపరేషన్ పూర్తి అయ్యేసరికి సుధాకర్ చనిపోయినట్లు అధికారులు వెల్లడించారు.. అయితే మిగతా వాళ్ళు ఈ సంఘటన స్థలం నుంచి పారిపోయి ఉంటారని అధికారులు చెప్తున్నారు.. బీజాపూర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించిన నర్సింహాచలం అలియాస్ సుధాకర్‌తో కలిపి ఈ ఏడాది ఇప్పటి వరకూ నలుగురు మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు కూడా ఉన్నారు. 2004లో నాటి పీపుల్స్‌వార్, మావోయిస్టు కమ్యూనిస్టు సెంటర్ కలిసి మావోయిస్టు పార్టీగా ఏర్పడినపుడు 42 మందితో కేంద్రకమిటీ ఏర్పాటైంది. ఈ 21 ఏళ్లలో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్లు, లొంగుబాట్లు, సహజమరణాలతో కేంద్ర కమిటీలోని సభ్యుల సంఖ్య 16కి తగ్గిపోయింది. జనతన సర్కార్ పేరుతో సమాంతర ప్రభుత్వాన్ని నడిపింది. అబూజ్‌మడ్ వంటి కంచుకోటలను ఏర్పాటు చేసుకుని నాయకులను, క్యాడర్‌ను కాపాడుకుంది. ప్రస్తుతం కేంద్రప్రభుత్వం సాగిస్తున్న ఆపరేషన్ కగార్‌తో ఆ పార్టీ శ్రేణులు చెల్లాచెదరయ్యారు. వరుసగా జరుగుతున్న ఎన్‌కౌంటర్లలో భారీ సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ ఏడాది జనవరిలో ఛత్తీసగఢ్, ఒడిశా సరిహద్దుల్లోని కుల్హాదీఘూట్ అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో కేంద్ర కమిటీ సభ్యుడైన రామచంద్రారెడ్డి అలియాస్ జయరాం, అలియాస్ చలపతి మరణించారు. ఆ తర్వాత మే నెలలో బీజాపూర్ జిల్లా ఉసూర్ సమీపంలోని లంకపల్లి అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరో కేంద్ర కమిటీ సభ్యుడు పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న మరణించారు. అదే నెలలో నారాయణపూర్‌లో జరిగిన భీకర ఎన్‌కౌంటర్‌లో ఏకంగా మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ప్రాణాలు కోల్పోయారు. మావోయిస్టు పార్టీ చరిత్రలో ఎన్‌కౌంటర్‌లో పార్టీ ప్రధాన కార్యదర్శి మరణించటం ఇదే ప్రథమం. తాజాగా గురువారం బీజాపూర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరో కేంద్ర కమిటీ సభ్యుడు, ఏపీకి చెందిన తెంటు నర్సింహాచలం అలియాస్ సుధాకర్ చనిపోయారు. వైయస్సార్ ప్రభుత్వంతో జరిపిన చర్చల్లో సుధాకర్ రామకృష్ణ గణేష్ కీలకపాత్రలు పోషించారు.. ఈ విధంగా ఈ ఏడాదిలో ఇప్పటి వరకూ నలుగురు కేంద్ర కమిటీ సభ్యులు ఎన్‌కౌంటర్లలో మరణించారు. కేంద్ర కమిటీలో ప్రస్తుతం 16 మంది ఉన్నట్లు సమాచారం. వీరిలో ఏపీ, తెలంగాణకు చెందిన వారు 11 మంది ఉన్నారు.., జార?ండ్‌కు చెందినవారు ముగ్గురు, ఛత్తీసగఢ్‌కు చెందిన వారు ఇద్దరున్నారు. ఏపీ, తెలంగాణకు చెందిన వారు మల్లోజుల వేణుగోపాలరావు అలియాస్ సోనూ, తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, కడారి సత్యనారాయణరెడ్డి అలియాస్ కోసా, మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, ముప్పాళ్ల లక్ష్మణ్‌రావు అలియాస్ గణపతి, మోడెం బాలకృష్ణ, పాక హన్మంతు అలియాస్ ఊకే గణేష్, కట్టా రామచంద్రారెడ్డి అలియాస్ రాజుదాదా, గాజర్ల రవి అలియాస్ ఉదయ్, పసునూరి నరహరి అలియాస్ విశ్వనాథ్, పోతుల కల్పన. జార?ండ్‌కు చెందిన వారు మిసిర్ బెస్రా అలియాస్ సునీల్, అనల్ దా అలియాస్ పాతిరాం మాంజీ, సహదేవ్ అలియాస్ అనూజ్. ఛత్తీసగఢ్‌కు చెందిన వారు మాజ్జీదేవ్ అలియాస్ రాంధీర్, మాడ్వి హిడ్మా. వీరిలో 60 ఏళ్లకు పైబడినవారే ఉన్నారు.. ఇందులో చాలామంది కూడా వృద్ధా సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. చాలామంది దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్నారు ఇందులో చాలామంది నడవలేని స్థితిలో కూడా ఉన్నారు.. కేశవరావు చనిపోవడంతో ఆ స్థానంలో ఎవరిని కేంద్ర కమిటీ నియమిస్తుందనే దానిమీద ఒక ఉత్కంఠ నెలకొంది. ఇందులో తెలుగు వాళ్ళకే మావోయిస్టు కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి పదవి వస్తుందని అందరూ అనుకుంటున్నారు. దీనికి సంబంధించి అటు నిఘా వర్గాలు ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాయి ..కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి ఎవరు అనేదానిమీద ఇప్పుడు చర్చ నడుస్తుంది.

# రష్యాకు తత్వం బోధపడాలి!



శాంతి సాధన కోసం తుర్కియేలో రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య చర్చలకు 24 గంటల ముందు 'ఆపరేషన్ స్పైడర్స్ వెబ్' పేరిట ఉక్రెయిన్ ప్రయోగించిన వందలాది డ్రోన్లు ఆదివారం రష్యా సైనిక స్థావరాలు అయిదింటిలో భారీ విధ్వంసం సృష్టించగలిగాయి. మరోవైపు రష్యా అంతకుముందూ, ఆ తర్వాతా ఉక్రెయిన్ నగరాలపై బాంబుల వర్షం కురిపించింది. ఇలా పరస్పర దాడుల నేపథ్యంలో సోమవారం జరిగిన చర్చలు సహజంగానే గంటన్నరలో ముగిశాయి. కరచాలనాలు లేకుండా, కాల్పుల విరమణ ఊసెత్తకుండా యుద్ధఖైదీల మార్పిడిపై ఒప్పందం కుదుర్చుకుని రెండు బృందాలూ నిష్క్రమించాయి. అయిదు స్థావరాలపై ఉక్రెయిన్ దాడులకు ప్రయత్నించిన మాట వాస్తవమే అయినా మూడు చోట్ల దాడుల్ని నిరోధించగలిగామని రష్యా చెప్పుకుంటోంది. అందుకు భిన్నంగా తమ డ్రోన్లు రష్యాలోని 41 బాంబర్ విమానాలను ధ్వంసం చేశాయని ఉక్రెయిన్ వివరిస్తోంది. దానికి వేలకోట్ల నష్టం వాటిల్లిందని చెబుతోంది. రష్యా దాడుల పర్యవసానంగా ఈ మూడేళ్ల కాలంలో ఉక్రెయిన్ సైన్యం వేలాదిమందిని కోల్పోయింది. ఇలాంటి నష్టాలను పెద్ద దేశం కనుక రష్యా భర్తీ చేసుకోగలుగుతోంది. అందుకే నల్లసముద్రంలో రష్యా దూకుడును తగ్గించేందుకు ఉక్రెయిన్ పూర్తిస్థాయిలో డ్రోన్‌లను నమ్ముకున్నట్టు కనబడుతోంది. యుద్ధం మొదలైన తొమ్మిది నెలల తర్వాత ఉక్రెయిన్ తొలిసారి 2022 డిసెంబర్‌లో రష్యా భూభాగంలో దాడులు మొదలు పెట్టింది. ఈ మూడేళ్ల కాలంలో తన స్థావరాలు, ఇంధన డిపోలు, యుద్ధ విమానాల గోడౌన్లు పటిష్టం చేసుకోవటంలో రష్యా శ్రద్ధ పెట్టిన మాట నిజమే అయినా ఉక్రెయిన్ సైతం డ్రోన్ల వినియోగంలో తన సామర్థ్యాన్ని మెరుగుపరుచుకునే పనిలోబడింది. ఆ విషయంలో అది విజయవంతమైందని ఆదివారంనాటి దాడులు వెల్లడిస్తున్నాయి. ప్రత్యర్థి దేశం తమతో పోలిస్తే పిపీలకమని, తమది అగ్రరాజ్యం, సంపన్న దేశమని మిడిసిపడే పరిస్థితి వర్తమాన కాలంలో ఎవరికీ లేదని ఉక్రెయిన్ దాడి వెల్లడిస్తోంది. యుద్ధం తప్పనిసరైనప్పుడు అందుకు అనుగుణంగా లోతైన అధ్యయనం చేసి, ఎప్పటికప్పుడు తనను తాను తీర్చిదిద్దుకున్న పక్షమే దీటుగా నిలబడగలుగుతుంది. ఉక్రెయిన్ ఆ పని చేయగలిగిందని ఈ ఉదంతం నిరూపిస్తోంది. యుద్ధం ప్రారంభించిందీ, దాన్ని వద్దు వద్దని ఎంతమంది చెబుతున్నా వినకుండా కొనసాగిస్తున్నదీ రష్యాయే గనుక అది ప్రస్తుత నష్టానికి తనను తానే నిందించుకోవాలి. చర్చలు ప్రారంభమయ్యాకైనా గౌరవప్రదంగా కాల్పుల విరమణకు సిద్ధమై తన డిమాండ్లేమిటో చెబితే వాటిపై ఉక్రెయిన్ వైఖరేమిటో తేటతెల్లమయ్యేది. చర్చల్లో ప్రతిష్టంభన ఏర్పడినా, నిలిచిపోయిన యుద్ధాన్ని తిరిగి కొనసాగనీయరాదన్న ఆత్రుత అందరిలో వుండేది. అందువల్ల కొంత రాజీకి ఉక్రెయిన్‌ను ఒప్పించటానికి కూడా ప్రయత్నాలు సాగేవి. కానీ చర్చలకు ఒప్పుకున్నాక కాల్పుల విరమణ ఇంకా ఉనికిలోకి రాలేదన్న ఏకైక కారణంతో అది దాడుల్ని కొనసాగించింది. రష్యా దురాక్రమించిన భూభాగమంతా వెనక్కిస్తే తప్ప యుద్ధ విరమణ ఉండబోదని మొన్న జనవరి నెలాఖరున ఉక్రెయిన్ చెప్పటంతో ఆగ్రహించిన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆ దేశానికి ఇకపై అమెరికా నిఘా సమాచారం అందబోదని ప్రకటించారు. తాజా దాడులు గమనిస్తే ఉక్రెయిన్ ఆ అవరోధాన్ని కూడా అధిగమించగలిగిందని అర్థమవుతుంది. పైగా రష్యా గడ్డపైకి ట్రక్కుల్లో డ్రోన్లు తీసుకెళ్లి, లక్ష్యాలను చేరుకోగానే అవి ఒక్కసారిగా ఎగిరి యుద్ధ విమానాలను ధ్వంసం చేసేలా పథకం రచించింది. ఈ పరిణామానికి రష్యా ఎటూ ఆందోళన పడుతుంది. కానీ పాశ్చాత్య దేశాలు సైతం కంగారు పడక తప్పదు. ఎందుకంటే ఎవరి నిఘా సాయమూ లేకుండా చవగ్గా లభించే డ్రోన్లతో రష్యావంటి దేశంలో పెనువిధ్వంసం సృష్టించగలగటం మాటలు కాదు. తమ పొరుగునేవుండి, తమ ప్రోత్సాహంతో రష్యాను చీకాకు పర్చటానికి ముందుకొచ్చిన చిన్న దేశం సైనికంగా ఇంత పటిష్టం కావటం పాశ్చాత్య దేశాలు జీర్ణించుకోలేనిది. 2014 మొదట్లో ఉక్రెయిన్ అధ్యక్షుడిగా వుండిన విక్టర్ యెనుకోవిచ్ తమ కీలుబొమ్మ కాలేదని అతన్ని కుట్రపూరితంగా పడగొట్టి జెలెన్‌స్కీని ప్రతిష్టించింది పాశ్చాత్య దేశాలే. అందుకు అమెరికా సైతం దన్నుగా నిలబడింది. నాటోను తూర్పువైపు విస్తరించాలన్న ఆ దేశాల దురాలోచనే ఇందుకు కారణమని గ్రహించిన రష్యా అధ్యక్షుడు పుతిన్ 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్ దురాక్రమణకు తెరతీశారు. డ్రోన్ దాడుల్లో రష్యా కోల్పోయిన యుద్ధ విమానాలు టియూ-95, టియూ-160 విమానాలు. అవి క్రూయిజ్ క్షిపణుల్ని ప్రయోగించగల సామర్థ్యం వున్నవి. ఉక్రెయిన్ చెబుతున్నదే నిజమైతే రష్యా వైమానిక పాటవం 34 శాతం కోల్పోయిందని సైనిక నిపుణుల అంచనా.

వీటిని తిరిగి సమకూర్చుకోవాలంటే వేలాది కోట్ల రూబుళ్ల వ్యయమవుతుంది. రష్యాకు తత్వం బోధపడినట్టేనా? తమ దాడులతోపాటు పాశ్చాత్య దేశాలు రష్యాపై ఆంక్షల తీవ్రతను పెంచాలన్నది జెలెన్‌స్కీ వాదన. కానీ అమెరికా కనుసన్నల్లో నడిచే ఆ దేశాలు అందుకు సిద్ధపడలేవు. యుద్ధాన్ని ప్రారంభించటం సులభమే, కొనసాగించటమూ పెద్ద కష్టం కాదు. కానీ ముగించటం అత్యంత క్లిష్టమైనది. ఇరుపక్షాలకూ అప్పటికే యుద్ధం ప్రతిష్టాత్మకంగా మారిపోతుంది. విరమణకు సిద్ధపడితే దేశాన్ని పాదాక్రాంతం చేశారన్న అపఖ్యాతి వస్తుంది. అలాంటి అవమానాన్ని దిగమింగటానికి జెలెన్‌స్కీ సిద్ధంగా వున్నా పుతిన్ ససేమిరా అనటమే ప్రస్తుత సమస్య. ఇప్పటికే ఎంతో జాప్యం జరిగింది. కనుక ఈ యుద్ధం ఆపటానికి ప్రపంచ దేశాలు ప్రయత్నించాలి. తగిన హామీలిచ్చి పుతిన్‌ను ఒప్పించాలి.

# వైపరీత్యాల సుడిలో ఈశాన్య రాష్ట్రాలు



సాధారణంగా జూన్ 1 నాటికి కేరళలో నైరుతి పవనాలు ప్రవేశిస్తాయని, జూన్ 5 నాటికి ఈశాన్య రాష్ట్రాలకు చేరుకుంటాయని అనుకున్నారు. కానీ కేరళలో రుతుపవనాలు ముందుగానే ప్రవేశించాయి. రైతులంతా నైరుతికి స్వాగతం పలికారు. కానీ కేరళ నుంచి రుతుపవనాలు ఉధృతంగా ప్రవేశించి తదుపరి ఉత్తర దిశగా పయనించి అపార విధ్వంసాన్ని సృష్టించాయి. రుతుపవనాల్లో ఇది అరేబియా సముద్ర విభాగం. కేరళలో ప్రారంభమైన ఒకటి రెండు రోజుల తరువాత కొన్ని సార్లు ఏకకాలంలో బంగాళాఖాతం విభాగం రుతుపవనాలు అండమాన్ నికోబార్ దీవుల నుంచి ఈశాన్య రాష్ట్రాల్లో తరచుగా ప్రవేశించడం జరుగుతుంది. అయితే ఈ తూర్పు ప్రారంభం వరదలకు, కొండచరియలు విరిగిపడడానికి కారణమవుతోంది. సాధారణంగా జూన్‌లో వర్షపాతం ఎక్కువగా ఉంటుందని అనుకుంటారే తప్ప వరదల బీభత్సం ముంచుకొస్తుందని అనుకోరు. వాతావరణ విభాగం కూడా సాధారణం కన్నా తక్కువగానే వర్షపాతం ఈశాన్య రాష్ట్రాల్లో ఉంటుందని అంచనా వేసింది. కానీ రుతుపవనాల ప్రాథమిక స్థాయి దేశంలోని మిగతా రాష్ట్రాల కన్నా ఈశాన్య రాష్ట్రాల్లోనే ఎక్కువగా కనిపించింది. ఎందుకు ఈ విధంగా జరుగుతోంది? ఏడాది పొడుగునా నీటికి కరువై, ఒక్కసారి ఈ విధంగా కుంభవృష్టి కురుస్తుండడం ఒక సవాలుగా మారింది. అయితే అక్టోబర్ నుంచి డిసెంబర్ మధ్య కాలంలో కూడా ఈశాన్య రాష్ట్రాల్లో చిన్నపాటి రుతుపవనాల వంటి వాతావరణం కనిపించింది. ఏడాది పొడుగునా ఈశాన్య రాష్ట్రాల దుర్బలత్వాన్ని అంచనా వేసి ఒక ప్రణాళికను రూపొందించడం అవసరం. చారిత్రకంగా దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఈశాన్య రాష్ట్రాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి అంతగా జరగలేదు. భౌగోళిక పరిస్థితులు ఒక సవాలుగా నిలవడం ఒక కారణం. బాధిత రాష్ట్రాలనన్నిటినీ కలుపుకుని కేంద్రం క్రమబద్ధమైన సమీక్ష నిర్వహించాలి. ఏటేటా వరదలు, కొండచరియలు విరిగిపడడం వంటి వైపరీత్యాలతో అపార ప్రాణనష్టం జరగకుండా, అలాగే విధ్వంసం సంభవించకుండా నివారించడానికి స్థిరమైన దీర్ఘకాలిక ప్రణాళికను రూపొందించడం తప్పనిసరి. నైరుతి పవనాల ప్రభావంతో గత వారం రోజులుగా ఈశాన్య రాష్ట్రాల్లో కుండపోతగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. సిక్కిం, అసోం, మణిపూర్, అరుణాచల్‌ప్రదేశ్, త్రిపుర, మిజోరాం, నాగాలాండ్, మేఘాలయల్లో కుంభవృష్టి కారణంగా ఎక్కడికక్కడ కొండచరియలు విరిగిపడుతున్నాయి. ఇళ్లు కూలుతున్నాయి. ఈ బీభత్సానికి ఈశాన్య రాష్ట్రాల్లో దాదాపు 34 మంది ప్రాణాలు కోల్పోయారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. అసోంలో 10 ప్రధాన నదులు ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. 19 జిల్లాల్లోని మూడు లక్షల మంది వరదలకు బాధితులయ్యారు. త్రిపురలో అనేక జిల్లాలు భారీ వర్షాలతో దెబ్బతింటున్నాయి. ఉత్తర సిక్కింలో కొండచరియలు విరిగిపడడంతో 1500 మంది టూరిస్టులు ఇరుక్కున్నారు. మూడేళ్ల క్రితం భారీ వర్షాలకు ఈశాన్య రాష్ట్రాల్లో 125 మంది వరకు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. కొండచరియల ప్రమాదాలపై 2020 లో జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధ్యయనం నిర్వహించింది. దేశం లోని 16 రాష్ట్రాలు, హిమాలయ రీజియన్‌లోని రెండు కేంద్ర పాలిత ప్రాంతా లు, ఈశాన్యంలోని హిమాలయ పర్వత దిగువ భాగాలు, పశ్చిమ కనుమలు, ఇవన్నీ కొండచరియలు విరిగిపడే ప్రాంతాలుగా అధ్యయనం గుర్తించింది. రోడ్లు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలు, ఒక ప్రణాళిక లేకుండా సాగించే కొండ క్వారీ పనులు ఇవన్నీ కొండచరియలు విరిగిపడడానికి కారణమవుతున్నాయని అధ్యయనం హెచ్చరించింది. అలాగే కొండచరియలు విరిగిపడడానికి 51 శాతం అనువైన ప్రాంతం ఉత్తరాఖండ్ అని వాడియా ఇన్‌స్టిట్యూట్ అధ్యయనంలో తేలింది. ప్రపంచంలోనే భూకంపాలు సంభవించే ఆరో ప్రాంతంగా ఈశాన్య ప్రాంతం ఉంటోంది. ఈ ప్రాంతాల్లో ఆరు నెలలపాటు భారీగా వర్షాలు కురుస్తుంటాయి. ఈ నేపథ్యంలో కొండచరియల ముప్పు తప్పించడానికి నిర్మాణాత్మక ఇంజినీరింగ్ పనులు చేపట్టడం అవసరమని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సూచిస్తోంది. నేల స్వభావం పరిశీలించకుండా, పోడు వ్యవసాయం వంటివి నివారించకుండా కొండచరియల ముప్పును తప్పించే మార్గాలు అన్వేషించకుండా ఎలాంటి అభివృద్ధి నిర్మాణాలు చేపట్టినా, ప్రమాదమేనని భౌగోళిక సాంకేతిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. హిమాలయ పర్వత ప్రాంతాల్లో ప్రాజెక్టుల నిర్మాణాలతో అత్యధిక సంఖ్యలో చెట్లను కూల్చివేస్తున్నారు. 2015 నుంచి 2018 మధ్య కాలంలో 10.76 మిలియన్ చెట్లను కూల్చివేశారు. కొండలను తొలిచి సొరంగాలు నిర్మిస్తున్నారు. దీంతో నేల దృఢత్వం దెబ్బతిని కొండచరియలు విరిగిపడుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు కొన్ని వేల మంది ప్రాణాలు మట్టిలో మట్టై పోయినప్పుడు లబోదిబోమనడం, నష్టం ఎంతవరకు జరిగిందో సమీక్షించడం తప్ప ఈ విధ్వంసానికి దారి తీసే కారణాలేమిటో, వాటిని ఎలా నివారించగలమో అన్న దిశలో ప్రభుత్వాలు ప్రయత్నించడం లేదు. ప్రకృతి పరంగా కొన్ని ప్రమాదాలు జరుగుతుండగా, మానవ బాధ్యతారాహిత్య చర్యల వల్ల అంతకన్నా ఎక్కువగానే నష్టం జరుగుతోంది. వీటిని అడ్డుకోవడానికి సరైన ప్రణాళికలు అమలు కావడం లేదు. ఈశాన్య రాష్ట్రాల్లో పెరుగుతున్న జనాభాకు తగినట్టు మౌలిక సదుపాయాల అభివృద్ధి జరగకపోవడం ప్రధాన లోపం. సౌకర్యాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మధ్య నెలకొన్న సంక్లిష్టతపై కూడా చర్చలు జరుగుతున్నాయి. ఈ రాష్ట్రాల్లో శాస్త్రీయ విశ్లేషణ అనుసరించి నిర్మాణాలు చేపట్టడం అవసరం.

# రైలు ప్రయాణమంటే జనం బెంబేలు




రైలు ప్రయాణం అంటే ప్రజలు ఎంతో ఇష్టపడతారు. ఎక్కువ మంది ప్రయాణం చేసే ప్రయాణ సాధనంగా ఉంటుంది. చిన్న పిల్లలకు, మహిళలకు, వృద్ధులకు, వికలాంగులకు, పేదలకు, పెద్దలకు అన్ని వర్గాల ప్రజలకు సౌకర్యవంతమైన సురక్షితమైన ప్రయాణ సౌకర్యం. హైదరాబాద్ నగరంలో నాంపల్లి, కాచిగూడ, సికింద్రాబాద్ మూడు పెద్ద రైల్వేస్టేషన్లు ఉన్నాయి. ఇటీవల చర్లపల్లి రైల్వేస్టేషన్‌ను కలుపుకుంటే నాలుగు పెద్ద రైల్వే స్టేషన్‌లు తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో ఉన్నాయని చెప్పవచ్చు. ఈ నాలుగు పెద్ద రైల్వేస్టేషన్‌ల (జంక్షన్ల) నుండి దేశంలోని వివిధ రాష్ట్రాలకు కొన్ని వేల మంది ప్రయాణికులు ప్రతి రోజూ వ్యాపార నిమిత్తం,



ఉద్యోగాల నిమిత్తం, విద్య, వైద్యం, విహార, విజ్ఞాన, వినోద తీర్థయాత్రలకు అనేక వేల మంది ప్రయాణికులు రైళ్లలో ప్రయాణం చేసి తమ గమ్యస్థానాలకు రాకపోకలు కొనసాగిస్తున్నారు. ఇటీవల రైళ్లలో ప్రయాణం అంటే భయంకరమైన అనుభవాలు ఎదురవుతున్నాయి. రైళ్ళు శుభ్రంగా ఉండడం లేవు. రైళ్ళలో నీళ్ళు రావడం లేదు. మరుగుదొడ్లు శుభ్రపరచడం లేదు. టికెట్ కౌంటర్లలో టికెట్ ఇచ్చే రైల్వే సిబ్బంది తమ ఇష్టానుసారంగా డబ్బులు తీసుకుంటున్నారు. కాచిగూడ నుండి గద్వాలకు డ్బ్బై ఐదు రూపాయల టికెట్ తీసుకోవాలి. తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ కాచిగూడ నుంచి బయలుదేరి కర్నూలుకు వెళ్తుంది. ఉభయ తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుండి వేలాది మంది ప్రతిరోజూ వేరే వేరే పనుల మీద రాకపోకలు కొనసాగిస్తున్నారు. కాచిగూడ నుండి గద్వాలకు ఒక సారి డ్బ్బైఐదు, మరోసారి తొంభై, ఇంకోసారి వంద రూపాయలు తీసుకుంటున్నారు. ఇదేమిటని అడిగిన ప్రయాణీకులమీద కస్సుబుస్సు అంటున్నారు. తుంగభద్రలో గత కొంతకాలంగా ఎప్పుడు చూసినా నీళ్ళు రావడం లేదు. రైళ్లలో దూర ప్రాంతాలకు వెళ్ళే ప్రయాణీకులు రిజర్వేషన్లు చేసుకుంటారు. రిజర్వేషన్‌లో లోయర్ బెర్త్, మిడిల్ బెర్త్, అప్పర్ బెర్త్ అని మూడు రకాలుగా ఉంటదనే విషయం మనందరికీ తెలిసిందే. రిజర్వేషన్ల కౌంటర్‌లలో ఉండే రైల్వే సిబ్బంది వృద్ధులకు అప్పర్ బెర్త్ కేటాయిస్తున్నారు. దీని వలన అనేక ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుంది. మహిళలకు ముఖ్యంగా చంటిపిల్లల తల్లులకు, వృద్ధులకు లోయర్ బెర్త్ కేటాయించాలి. కాని రైల్వే కౌంటర్లలో ఉన్న సిబ్బందికి చంటి పిల్లల తల్లులు, వృద్ధులు ఉన్నారని ఎంత బ్రతిమలాడిన మిడిల్ బెర్త్, అప్పర్ బెర్త్‌లను మాత్రమే కేటాయిస్తున్నారని ప్రయాణికులు ఆవేదనను, ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. మానవత దృక్పథంతో లోయర్ బెర్త్ కేటాయించాలని ఎంత బ్రతిమలాడిన చెవిటివాడి ముందు శంఖం ఊదిన చందంగా మారింది. తెలంగాణలోని శక్తిపీఠమైన ఆలంపూర్ జోగులాంబ దేవాలయం ఎంతో ప్రసిద్ధి. ప్రతిరోజు ఎంతో మంది భక్తులు జోగులాంబ అమ్మవారి దేవాలయానికి వస్తుంటారు. జోగులాంబ రైల్వేస్టేషన్ పేరు లేకపోవడం ఆశ్చర్యకరమైన విషయం. ప్రతి రైల్వేస్టేషన్‌లో ఇరువైపుల పెద్ద పెద్ద పేర్లతో కూడిన బోర్డులు కన్పిస్తాయి. జోగులాంబ రైల్వే స్టేషన్‌లో ఎక్కడా జోగులాంబ రైల్వేస్టేషన్ అనే బోర్డు కన్పించదు. జోగులంబ రైల్వేస్టేషన్ దగ్గర రైలు ఆగితే క్రాసింగ్ గురించి ఆగిందేమో అనుకుంటారు. కొద్ది దూరంలోనే ఆలంపూర్ రైల్వేస్టేషన్ ఉంది. కానీ అక్కడ రైలును ఆపరు. నేరుగా కర్నూలు రైల్వేస్టేషన్‌లోనే ఆపుతున్నారు. కర్నూల్ నుండి జోగులాంబ దేవాలయానికి ఆటోలలో లేదా కార్లలలో ప్రయాణించవలసి వస్తోంది. రైల్వే అధికారులు నిర్దిష్ట చర్యలు తీసుకొని జోగులాంబ రైల్వేస్టేషన్ బోర్డును ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు. సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు ప్రయాణీకులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. రైలు ప్రయాణం సురక్షితంగా, సుఖవంతంగా, ఆనందంగా ఉండేటట్లు చూడాలని ప్రజలు కోరుతున్నారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com